
PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 10.05.2013, శుక్రవారం సంపుటి : 32 సంచిక : 49 పేజీలు : 12, వెల : ₹ 4




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com





○ అసమ్మతి

# ముఠామేస్త్రి

○ చిరంజీవి నాయకత్వంలో గ్రూపుకడుతున్న మంత్రులు


కాంగ్రెస్‌లో కానివారికి కొరకరాని కొయ్యగా మారాడు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి. మంత్రులకు ఏమీ చెప్పకుండానే ఏవేవో చేసుకుపోతున్నాడు. మంత్రుల్లో ఎక్కువమంది రాజకీయంగా కిరణ్ కంటే సీనియర్లే! కిరణ్ కింద పనిచేయాలంటే వీరికి ఒకరకంగా మనసొప్పదు. అధిష్టానం ఎంపికచేసిన ముఖ్యమంత్రి కాబట్టి కక్కిన పేనుల్లా ఆత్మాభిమానాన్ని చంపుకుని బలవంతంగా పనిచేస్తున్నారు. అయితే ఎంతకాలమని ఇలా...

కిరణ్ సీఎం అయ్యాక ఇచ్చిన మంత్రి పదవులతోనే చాలామంది అసంతృప్తి చెంది ఆయనకు వ్యతిరేకంగా మారారు. కాలక్రమంలో కిరణ్ పోకడలు నచ్చక ఇంకొంతమంది మంత్రులు దూరమయ్యారు. కిరణ్‌కు వ్యతిరేకంగా కేబినెట్‌లో సగానికి పైగా మంత్రులు గ్రూపు కట్టి వున్నారు. పీసీసీ చీఫ్ బొత్స సత్యనారాయణతో పాటు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, రఘువీరారెడ్డి, డి.ఎల్.రవీంద్రరెడ్డి, పట్టి వసంతకుమార్ ఈ ముఠాలో ప్రధానపాత్ర పోషిస్తున్నారు. అయితే వీరిలో ఎవరికి కూడా ఢిల్లీ అధిష్టానం వద్ద పెద్ద సీన్ లేదు. బొత్సను ముందు పెడదామనుకుంటే ఆయన మీద లెక్కలేనన్ని ఆరోపణలు.

ఈ నేపథ్యంలో ఈ అసమ్మతి ముఠా అంతా కూడా కేంద్ర పర్యాటకశాఖ మంత్రి, మెగాస్టార్ చిరంజీవిని తమ ముఠామేస్త్రిగా నియమించుకున్నట్లు తెలుస్తుంది. చిరంజీవికి అధిష్టానం వద్ద పరపతి వుంది. రాబోయే ఎన్నికల్లో చిరంజీవినే ప్రచారానికి ఎక్కువుగా వాడుకోవాలనుకుంటున్నారు. చిరుకు కూడా సీఎం కావాలనే కోరిక బలంగావుంది. అదీగాక కిరణ్ వ్యవహారశైలి మీద చిరు గుర్రుగా వున్నారు. శత్రువుకు శత్రువు మిత్రుడన్నట్లు ఇప్పుడు కిరణ్ వ్యతిరేక వర్గమంతా ఒక్కటైంది. చిరు నాయకత్వంలో అసమ్మతి ముఠా కిరణ్ మీద దాడిని తీవ్రతరం చేయబోతుంది.

○ వైయస్సార్‌లోకి...

# టియస్సార్?



▸ కాంగ్రెస్ సరిదిద్దుకోకుంటే విశాఖలో పెద్ద నష్టమే!

కళాబంధు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డికి దైవభక్తి ఎక్కువ. అలాగే కాంగ్రెస్‌పార్టీ పట్ల కూడా భక్తి ఎక్కువే! రాజకీయ పార్టీలు మారడం, జెండాలు మార్చడం ఆయన ఇంటా వంటా లేదు. అన్ని రంగాలలో ఆయనకు ప్రవేశమున్నా, ఎందరెందరితోనో పరిచయాలున్నా, రాజకీయ పరిచయం, ప్రయాణం మాత్రం కాంగ్రెస్‌తోనే మొదలుపెట్టాడు. ఆ పార్టీతోనే కొనసాగిస్తున్నాడు.

రాజకీయనాయకులు రెండు రకాలుగా వుంటారు. ఒకరు తమ అభివృద్ధికి పార్టీని ఉపయోగించేవాళ్లయితే రెండో రకంవాళ్లు పార్టీ అభివృద్ధికి ఉపయోగపడేవాళ్లు. రెండో రకానికి చెందిన నాయకుడే సుబ్బరామిరెడ్డి. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని, పదవులను ఆసరాగా చేసుకుని ఆయన పైసా సంపాదించలేదు. తన సంపాదననే కాంగ్రెస్‌పార్టీ కోసం ఖర్చు పెట్టారు. ప్రజాసేవ కోసం వెచ్చించాడు. పార్టీ ఏ పదవిని అప్పగించినా తన పనితీరుతో ఆ పదవికే వన్నె తెచ్చిన నాయకుడాయన.

నెల్లూరు పుట్టిన జిల్లా అయినప్పటికి విశాఖపట్నంతో ఆయన జీవితం ముడి వేసుకుపోయింది. అక్కడి ప్రజల సేవ కోసమే ఆయన పరితపిస్తూ వచ్చారు. విశాఖ చరిత్రలో లోక్‌సభ నుండి వరుసగా రెండుసార్లు ఎవరూ ఎంపీగా గెలవలేదు. ఆ ఘనత ఒక్క సుబ్బరాముడిదే! విశాఖ లోక్‌సభ తన సొంతదైనా, పార్టీ అధిష్టానం మాటకు కట్టుబడి 2004లో నేదురుమల్లి జనార్ధనరెడ్డికి, 2009లో దగ్గుపాటి (మిగతా 11వ పేజీలో)

# నేతల తిరుగుబాటు



## వైకాపాలో ఆధిపత్యపోరు



మనం సుఖాల్లో వున్నప్పుడు, మనం సంతోషంగా వున్నప్పుడు మన వెంట వున్న వాళ్లను కాదు... మనం కష్టాల్లో వున్నప్పుడు మన వెన్నంటి నడిచిన వాళ్లను గుర్తు పెట్టుకోవాలి. మొదటి ప్రాధాన్యత వారికే ఇవ్వాలి. వ్యక్తికైనా, వ్యవస్థకైనా, రాజకీయ సంస్థలకైనా ఇదే ప్రధాన నీతి సూత్రం.

కాని కొన్ని సమయాలలో వ్యక్తులు, రాజకీయ సంస్థలు ఈ నీతిని మరుస్తుండడం వల్లే దెబ్బతింటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి ఇతర పార్టీల నుండి నాయకులు ఎంత వేగంగా వెళుతున్నారో అంతే వేగంగా బయటకొచ్చే పరిస్థితులు ఆ పార్టీలో నెలకొంటున్నాయి.

జగన్ వైయస్సార్ కాంగ్రెస్‌ను స్థాపించాక దాదాపు 50మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు. అయితే పార్టీలో నెలకొన్న అంతర్గత సమస్యలు, విధివిధానాలు నచ్చక కొంతమంది ఎమ్మెల్యేలు తిరిగి కాంగ్రెస్‌లోకే సర్దుకున్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్‌కు వాతావరణం బాగుంది. కాబట్టి బెల్లం చుట్టు ఈగల్లాగా కాంగ్రెస్, తెలుగుదేశంల నుండి చాలామంది నాయకులు వైయస్ఆర్ కాంగ్రెస్‌లో వాలిపోతున్నారు. కాని రాజకీయ స్వార్థంతో చేరుతున్న ఇలాంటి వారికి పార్టీ నాయకత్వం అడ్డుకట్టవేయాలి. వైయస్ పై ఎన్నోసార్లు ఆరోపణలు చేసిన (మిగతా 11వ పేజీలో)

అంతర్గత నాటకంతో...


# కాంగ్రెస్‌కు దక్కిన కర్ణాటకం!

## హవా చాటిన హస్తం... వాడిన కమలం!

దక్షిణ భారతదేశంలో కాలుమోపామనే ఆనందం భారతీయ జనతాపార్టీకి ఎంతోకాలం నిలవలేదు. కర్ణాటకలో తమ విజయం దక్షిణ భారతదేశంలో తమ పార్టీ ప్రగతికి కేంద్రబిందువు కానుందన్న ఆ పార్టీ అగ్రనేతల మాటలు చెల్లలేదు. మాటల్లో కాదు... చేతల్లో చేవచూపించడమే ముఖ్యం. ఆ పనిని బీజేపీ చేయలేకపోయింది. మార్పును చూపిస్తారని ఆశించి ప్రజలు అధికారం అప్పగిస్తే 5ఏళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చారు. ప్రజలకు బీజేపీ వాళ్లు చూపించిన మార్పు అదే. 5ఏళ్ల పాలనాకాలంలో అంతకుమించి కన్నడ ప్రజలకు వీరు వొరగబెట్టిందేమీ లేదు.

బుధవారం కర్ణాటక శాసనసభ ఫలితాలు వెలువడ్డాయి. సర్వే సంస్థలు అంచనాలు వేయకముందే ఇక్కడ ఫలితాలు వూహించినవే! ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. 223స్థానాలున్న అసెంబ్లీలో 121స్థానాలతో సంపూర్ణ మెజార్టీ సాధించింది. అధికారం వెలగబెట్టిన బీజేపీకి 40సీట్లే దక్కాయి. హంగ్ ఫలితాలు వస్తే చక్రం తిప్పాలనుకున్న జెడి(ఎస్)కు కూడా 40సీట్లే వచ్చాయి. బీజేపీ నుండి బయటకొచ్చి తన హవాను చూపించాలనుకున్న మాజీముఖ్యమంత్రి యడ్యూరప్ప పార్టీ కెజెపికి ఆరు సీట్లు దక్కగా, గాలి జనార్ధన్‌రెడ్డి ఆశీస్సులతో బి.శ్రీరాములు స్థాపించిన బిఎస్ఆర్ కాంగ్రెస్‌కు నాలుగు సీట్లే దక్కాయి.

కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచింది అనేదానికంటే కూడా బీజేపీ ఓడిపోయింది అంటే సబబుగా వుంటుంది. చేజేతులా అధికారాన్ని కోల్పోయింది. మొదటి నుండి కర్ణాటక కాంగ్రెస్‌కు కంచుకోట. అలాంటి రాష్ట్రంలో (మిగతా 11వ పేజీలో)



PDF Compressor Free Version



# కొమ్మి Vs పాపకన్ను

**గ్రూపుల బరి.. వెంకటగిరి**

*వర్గ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్‌పార్టీ. ఇప్పుడు ఆ పార్టీని మించిపోయింది జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ. పార్టీ పుట్టి రెండేళ్లు కూడా కాకముందే ఇక్కడున్నన్ని వర్గాలు, గ్రూపులు, గొడవలు ఎక్కడా వుండవేమోనన్నట్లుగా పార్టీ పరిస్థితి తయారయ్యింది.*

వెంకటగిరి నియోజకవర్గం కేంద్రంగా ఈమధ్య వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో గ్రూపుల గొడవ ఎక్కువైంది. వెంకటగిరి ముఖ్యసమన్వయకర్తగా కొమ్మి లక్ష్మయ్య నాయుడుని వ్యతిరేకిస్తూ ఇక్కడ కొంతమంది వైకాపా నాయకులు రోడ్డుమీద కొస్తున్నారు. వీళ్లను ఎవరు రోడ్డుమీదకు పంపిస్తున్నారు, కొమ్మికి వ్యతిరేకంగా ఎవరు నినాదాలు చేయిస్తున్నారన్నది బహిరంగ సత్యమే. కొమ్మి లక్ష్మయ్య వెంకటగిరి కావాలని చెప్పి అక్కడకు రాలేదు. ఆయన తెలుగుదేశాన్ని వీడి కొంతకాలం తర్వాత వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. ఆత్మకూరు ఆయన సొంత నియోజకవర్గం. నాలుగుసార్లు ఇక్కడ నుండే పోటీచేసి రెండు సార్లు ఓడిపోయాడు. వైకాపాలో చేరిన తర్వాత కూడా ఆయన ఆత్మకూరు సీటునే ఆశించాడు. తొలుత ఎమ్మెల్సీ గ్యారంటీ అని చెప్పి పార్టీలో చేర్చుకున్నారు. తర్వాత జిల్లాలో ఒక్క సీటయినా కమ్మ సామాజిక వర్గానికి ఇవ్వాలని ఆలోచన చేసారు. ఈ క్రమంలో కొమ్మి బెస్ట్ అని తేలింది. ఆత్మకూరు సీటును ఆయనకివ్వాలనే ఆలోచన జరిగింది. దీనిని మేకపాటి సోదరులు అడ్డుకున్నారు. తమ సొంత మండలం మర్రిపాడు ఆత్మకూరుకిందకే వస్తుండడంతో ఆ నియోజకవర్గం కూడా మాకే కావాలన్నారు. ఈ నేపథ్యంలో సర్దుబాటులో భాగంగా ఆత్మకూరుకు మేకపాటి గౌతంరెడ్డిని సమన్వయకర్తగా నియమించి, కొమ్మికి వెంకటగిరిని అప్పగించారు. ఆత్మకూరు లోనూ కొమ్మికి వర్గం వుంది. ఆయన కావాలనుకుంటే గౌతంరెడ్డి మా కొద్దంటూ ఆత్మకూరులో రచ్చ చేయించగలడు. కాని ఆయన ఆ పని చేయకుండా పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నాడు.

కాని వెంకటగిరిలో మాత్రం కొమ్మికి వ్యతిరేకంగా మేకపాటి వర్గం రాజకీయాలు చేస్తుంది. మేకపాటి సమీప బంధువు పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి కన్ను వెంకటగిరి మీద వుంది. కొమ్మి ఆయన ఆశలకు గండికొట్టాడు. దీంతో కొమ్మికి వ్యతిరేకంగా తన వర్గీయులను రెచ్చగొట్టాడు. అక్కడే కొమ్మికి అనుకూలంగా మరో వర్గం తయారై రోడ్డెక్కుతుంది. ఎన్నికలలోపే రెండు వర్గాలు కలిసి వెంకటగిరిలో పార్టీని గబ్బు పట్టించేటట్లున్నాయి.

# 'నీట్'గా ముగిసింది

## స్థానికులు అందించిన సహకారం అపూర్వం



మొట్టమొదటిసారిగా నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్-యూజీ)-2013 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 11 పరీక్షాకేంద్రాల్లో 5వేల 250మంది విద్యార్థులకుగాను 4వేల 823మంది విద్యార్థులు హాజరయ్యారు. 91.8 శాతం హాజరు నమోదైంది. పరీక్ష ప్రక్రియను సీబీఎస్ఈ అధికారులు పర్యవేక్షించారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరిగింది. ప్రతి విద్యార్థిని ఫోటో తీయడంతో పాటు వీడియో కెమెరాలతో చిత్రీకరించారు. ప్రతి పరీక్షాకేంద్రం వద్ద విద్యార్థుల కంటే కూడా వారి తల్లిదండ్రుల్లోనే ఎక్కువ ఆత్రుత కనపడింది. పరీక్ష ముగియగానే తమ పిల్లలు ఎలా రాశారనే విషయం తెలుసుకునేందుకు పోటీపడ్డారు. రహదారులన్నీ కిక్కిరిసాయి. మొదటిసారి నీట్‌ను నిర్వహించే అవకాశం జిల్లాకు రావడం గర్వకారణమని జిల్లా వాసులు భావిస్తున్నారు. నెల్లూరు నగరంలోని పలు స్వచ్ఛంద సంస్థలు, నీట్ ఎగ్జామ్‌లో పాల్గొనే విద్యార్థులకు తల్లిదండ్రులకు వసతులు కల్పించేందుకు పోటీపడ్డారు. పరీక్ష ఏర్పాట్లను నీట్ రాయలసీమ కోఆర్డినేటర్, స్కూలు ప్రిన్సిపాల్ ఎ.విజయకుమార్, ఎన్.అనూరాధలు పర్యవేక్షించారు.

# అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు

**- టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్‌జాన్‌బాషా**



తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలకు 8శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్‌జాన్‌బాషా అన్నారు. నెల్లూరులోని టీడిపి కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం చేసిన పొరపాట్లు కారణంగా 2004లో అధికారానికి దూరమయ్యామన్నారు. ముస్లింలను చైతన్య పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే ముస్లింల అభివృద్ధికి కృషి జరిగిందన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధానకార్యదర్శి షరీఫ్, మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అమీర్‌బాబు, మున్వర్, రమేష్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కీలారి వెంకటస్వామి నాయుడు, బాషా, సంపత్‌రాజు, అన్నం దయాకర్‌గౌడ్, జలదంకి సుధాకర్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# పది కోసం పసితనంపై దాడి

ఒక దుకాణం వద్ద 10రూ॥లు చోరీచేసిన నేరానికి 12ఏళ్ళ బాలుడిని కట్టేసి చితకబాదిన వైనం ఇది. వివరాల్లోకి వెళితే ఆదివారం కావలి పరిధిలోని కొత్తసత్రంలోని అరగల మాల్యాద్రి, హేమలత కుమారుడు పవన్(12) దుకాణం వద్ద కొనుక్కొనేందుకు వెళ్ళాడు. దుకాణం వద్ద 10రూ॥లు పడివుండడంతో తీసుకున్నాడు. దీన్ని చూసిన దుకాణం యజమాని పామంచి రవి దుకాణంలో చోరీ చేశారంటూ అక్కడే కట్టేశాడు. అంతేకాకుండా ఆ బాలుడ్ని ఇష్టానుసారంగా కొట్టారు. దొంగతనం చేయలేదని బాలుడు ఎంత చెప్పినా వినకుండా బాలుడనే కనికరం లేకుండా చితకబాదారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వదిలేయాలని ప్రాధేయపడినా రూ॥2వేలు ఇస్తేనే వదులుతామని చెప్పడంతో చేసేదిలేక ఆ డబ్బు కట్టి బాలుడ్ని వదిలించుకున్నారు.

# చంద్రబాబును కలసిన నెల్లూరుజిల్లా నేతలు



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు నేతలు చంద్రబాబు కాలుకు గాయమైన నేపథ్యంలో పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూళ్ళూరుపేట ఎమ్మెల్యే పరసావెంకటరత్నం, సీనియర్ నాయకుడు వేనాటి రామచంద్రారెడ్డి కలసి చంద్రబాబు ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేశారు. జిల్లాకు సంబంధించి పలుఅంశాలపై చంద్రబాబు వారితో చర్చించారు.

# అకాల వర్షంతో పంట నష్టం

నెల్లూరు జిల్లా ఉదయగిరి ప్రాంతంలో కురిసిన అకాల వర్షం వల్ల పంటలకు అపారనష్టం వాటిల్లింది. ముఖ్యంగా గండిపాళెం రైతులు నష్టపోయారు. గ్రామంలో బావులు, బోర్లు ఆధారంగా వరి, పెసర, నువ్వులు పంటసాగు చేసారు. 150 ఎకరాల్లో వరి, 30ఎకరాల్లో పెసర, 25ఎకరాల్లో నువ్వులు సాగుచేపట్టారు. ఈ క్రమంలో అకాలంగా కురిసిన వర్షాలకు వడగండ్ల వాన, ఈదురు గాలులకు రైతులు కష్టపడి పెంచుకున్న వరిపంటపై తీవ్ర ప్రభావం చూపింది. వడగండ్ల దాటికి వరిగింజలు రాలిపోయాయి. పెసరకాయలు చిట్లిపోవడంతో పాటు నువ్వులపంట నేల పాలయింది. 12ఎకరాల్లోని మామిడి తోటలోకాయలు రాలిపోయాయి. వ్యవసాయశాఖ ఉదయగిరి ఏడి శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం పంటనష్టాన్ని పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాల నివేదికను జేడిఏకు అందజేస్తామన్నారు.

# ఆర్ అండ్ బి అతిథిగృహం... ఇక ఇక్కడ నుండి మాయం



నెల్లూరు దర్గామిట్టలో హరిత హోటల్ ఎదురుగా వున్న ఆర్ అండ్ బి అతిథిగృహం త్వరలో మాయం కానుంది. ఎందుకంటే ఈ స్థలాన్ని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రాంగణంలో కలిపేయనున్నారు. పెద్దాసుపత్రి ప్రాంగణంలో ఆర్ అండ్ బి అతిథిగృహానికి పొదలకూరురోడ్డు వైపు స్థలం కేటాయించి కొత్త అతిథిగృహాన్ని నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ఎన్నో ఏళ్లుగా ఆర్ అండ్ బి, దీనికి ఎదురుగా సోమశిల అతిథిగృహాలు విఐపిలకు అతిథి సేవలందిస్తూ వచ్చాయి. కొన్నేళ్ల క్రితం వరకు కూడా గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు వంటి విఐపిలు ఆర్ అండ్ బి అతిథిగృహంలో బసచేస్తుండేవాళ్లు. కొన్నేళ్ళ క్రితం వరకు దీనికి ఎదురుగానే వున్న సోమశిల అతిథిగృహంలో ఉన్నతాధికారులు ఎక్కువగా దిగుతుండేవాళ్లు. చంద్రబాబు హయాంలో సోమశిల అతిథిగృహం బాగా పాడుబడిపోవడంతో దానిని మూసేయడం జరిగింది. వై.యస్. హయాంలో మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి పాడుబడిన సోమశిల అతిథిగృహాన్ని తీసేసి దాని స్థానంలో పర్యాటకశాఖకు చెందిన హరిత హోటల్ నిర్మించారు. కాలక్రమంలో ఆర్ అండ్ బి అతిథిగృహం కూడా పాడైపోగా, వై.యస్. హయాంలోనే నెల్లూరు చెరువువద్ద పినాకిని అతిథిగృహాన్ని అందంగా నిర్మించారు. దీంట్లోనే విఐపిలంతా ఇప్పుడు బస చేస్తున్నారు. ఆర్ అండ్ బి అతిథిగృహాన్ని పూర్తిగా వాడడం లేదు.


మన సంస్కృతిలో నిర్మాణాలు జరిపేటప్పుడు ఈశాన్యాన్ని చాలామంది నమ్ముతారు. కట్టుబడి జరుగుతున్న స్థలం ఈశాన్యానికి ఎంత పెరిగితే అంత మంచిదంటారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కూడా వాస్తు సెంటిమెంట్ వుంది. భవిష్యత్‌లో ప్రభుత్వ వైద్యకళాశాల బాగా అభివృద్ధి చెందాలనే ముందుచూపుతో ఆయన ఇప్పుడున్న ఆర్ అండ్ బి అతిథిగృహం స్థలాన్ని ప్రభుత్వ వైద్యకళాశాల స్థలంలో చేర్చారు. దీంతో వైద్యకళాశాల స్థలానికి ఈశాన్యం బాగా పెరిగింది. ఆర్ అండ్ బి అతిథిగృహం పక్కనే అంబేద్కర్‌భవన్ వుంది. దానిని కలుపుకుంటే ఈశాన్యం ఇంకా పెరుగుతుంది. ఆ స్థలాన్ని కూడా కలిపేసి, ఆసుపత్రి ప్రాంగణంలోనే అత్యంత అధునాతనంగా అంబేద్కర్ భవన్‌ను నిర్మించాలనుకుంటున్నారు. మరి ఇదెంతవరకు ఆచరణలోకి వస్తుందో చూడాలి. ఎన్నో ఏళ్ల పాటు విఐపిలకు ఆతిథ్యమందించిన ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ కొత్త స్థలంలో సరికొత్త అందాలతో పూర్తి కావాలని ఆశిద్దాం.

# వాణిజ్య దుకాణాలకు నోటీసులు

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ నగరపాలకసంస్థ వాణిజ్య దుకాణాలు 24సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేసారు. 24సంవత్సరాలు కార్పొరేషన్ వాణిజ్య సదుపాయాల్లో ఉన్నవారు దుకాణాలు ఖాళీచేసి తిరిగి కొత్తగా జరిగే వేలం పాటల్లో పాల్గొనాలని కార్పొరేషన్ అధికారులు గతవారం రోజులుగా దుకాణదారులకు విన్నవిస్తున్నారు. నెల్లూరు నగరంలో మొత్తం 60దుకాణాలు ఉన్నాయి. 24సంవత్సరాలు పూర్తి చేసుకున్న దుకాణదారులకు నోటీసులు జారీఅయ్యారు. ఈ దుకాణాలను తిరిగి నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. పలు దుకాణాదారులు ఖాళీ చేయకపోవడంతో పలుచోట్ల వివాదాలు చోటుచేసుకున్నాయి. కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమీషనర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం అధికారులు దుకాణాల్లో ఉన్న వారిని ఖాళీ చేయించేందుకు నానా అగచాట్లు పడుతున్నారు.

# బుచ్చిరెడ్డిపాళెంలో వేద పాఠశాల

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెంలో వెలసియున్న శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానం వారు దాతల సహకారంతో నిర్మించిన భవనముతో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో ఉచిత వేద పాఠశాలను ఈ విద్యాసంవత్సరం నుండి నిర్వహించడం జరుగుతుందని శ్రీకోదండరామస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ దొడ్ల మురళీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ వేద పాఠశాలలో చేరు విద్యార్థులకు ఉచిత భోజన, వసతితోపాటు స్టైఫండ్ కూడా అందచేయడం జరుగుతుంది. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రతి విద్యార్థికి 3లక్షలు డిపాజిట్ విద్యార్థి పేరు మీద చేస్తారు. చదువు పూర్తయిన తరువాత ఆ మొత్తమును ఆ విద్యార్థికి అందచేయడం జరుగుతుంది. కనుక ఆసక్తి గల బ్రాహ్మణ విద్యార్థులు 94411 83561నెంబరు ద్వారా సంప్రదించవచ్చు అని మురళీకృష్ణారెడ్డి తెలిపారు.




శ్రీధర్‌రెడ్డి, రావి మోహన్ చౌదరిలకు పెంచలరెడ్డిచే సత్కారం

పెంచలరెడ్డికి ప్రసాదం అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

# అలరించిన స్వరార్చన

చల్లని సాయంకాలం నలుదిక్కుల నుంచి వీచే సన్ననిగాలులు... ఆహ్లాదకరంగా ఉట్టిపడే పచ్చని తోరణాలు, పుష్ప మాలలతో అందంగా అలంకరించిన వేదిక... ఈ వేదికపై శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల విగ్రహం, మంగళవాయిద్యాలతో వేదపండితుల వేదమంత్రోచ్చారణలతో, అన్నమాచార్యునికి పుష్పాభిషేకం వెరసి నెల్లూరు రాజీవ్‌మార్గ్(మినీబైపాస్ రోడ్డు)లోని అన్నమయ్య కూడలి ఆధ్యాత్మిక ప్రాంగణంగా మారింది. అన్నమాచార్యుల వారి 605వ జయంతిని పురస్కరించుకుని నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్య జయంత్యుత్సవ కమిటీ ఆధ్వర్యంలో "అన్నమయ్య స్వరార్చన" ఈ నెల 4వ తేదీ సాయంత్రం కన్నుల పండువగా వీనులవిందుగా జరిగింది. కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరునికి తన సంకీర్తనలతో నీరాజనం పలికిన ప్రముఖ వాగ్గేయకారుడు అన్నమయ్య వ్రాసిన కీర్తనలను నెల్లూరు నగర కళాకారులు ఆలపించి అందరిని మైమరపించారు. తొలుత రాళ్ళపల్లి రాజ్యలక్ష్మి 'అంతయు నీవే హరిపుండరీకాక్ష', 'సాటిదనియే సత్యములు' కీర్తనలు ఆలపించి అందరిని అలరించారు. ఎప్పుడూ సాహిత్యం విన పడని అదరగొట్టే సంగీతం, అర్థంకాని భాషతో పలికే స్వరాలతో విసిగి వేసారిన సింహపురి ప్రజలకు ఈ కీర్తనలు ఉపశమనం కలిగించాయి. అనంతరం డా॥ సాయినాథ్ ఆలపించిన అన్నమాచార్యుల కీర్తన మైమరపించింది. కె.భారతీరావ్ ఆలపించిన 'విశ్వప్రకాశానికి', 'జయ జయరామ', వి.దేవసేన ఆలపించిన 'చక్కని తల్లికి', 'చిన్ని శిశువు', 'అన్ని మంత్రములు', వనజలత ఆలపించిన 'అమ్మమ్మ ఏవమ్మా', 'భావములోన', 'పొడగంటివయ్యా', ఎ.రమాదేవి ఆలపించిన 'గోవింద గోవిందాయని', 'వేడుకొందామా', 'పెరిగినాడు చూడరో', ఏ.లక్ష్మీప్రసన్న శిష్యురాండ్రు ఆలపించిన 'కంటి అఖిలాండ', 'వీధుల వీధుల', 'ఇతడొక్కడే', డి.వి.సురేష్‌రావు బృందం ఆలపించిన 'చూడరమ్మ సుతులారా', 'కట్టెదురా వైకుంఠం', 'తిరువీధుల', జె.బాలార్క శిష్యబృందం ఆలపించిన 'అదిచూడరే మోహనరూపం', 'హరీ నీ ప్రతాపమున', 'ఆదిమూలమ అంగరక్ష', వి.లక్ష్మీ భవాని ఆలపించిన 'మాధవా కేశవా', 'ఎక్కడి మానవజన్మ', 'ఇందరికి అభయం', సురభిగాయత్రి ఆలపించిన 'ఆరగించి కూర్చున్నాడు అల్లవాడే', 'బంగారు మేడల లోన', 'రంగరంగ రంగపతి', సబ్బవీన్ సత్యవాణి ఆలపించిన 'ఏదాయనేమి హరి ఇచ్చిన', 'పిలువరే కృష్ణ', 'పరమపురుషుడు', సుజాత ఆలపించిన 'చాలదా హరి నామ', 'తందనాన' అన్నమాచార్య కీర్తనలు ఆకట్టుకున్నాయి.

13మంది సంగీత గురువులు దాదాపు వందమందికిపైగా శిష్యులతో అన్నమయ్య కీర్తనలను వీనులవిందుగా ఆలపించారు. వీరికి వాయిద్య సహకారాన్ని శాంతి కళాధర్(మృదంగం), శాంతి కుమార్(తబల), జయరాం(వయోలిన్) అందించారు. అన్నమయ్య విగ్రహం ఎదురుగా వేదికను ఏర్పాటుచేసి ఈ సంగీతోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు.

**గురువులకు సన్మానం:** ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు జాయింట్ కలెక్టర్ సి.హెచ్.పెంచలరెడ్డి 13మంది గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా జె.సి. మాట్లాడుతూ అన్నమాచార్యుల వంటి వాగ్గేయకారుల జయంత్యోత్సవాలు వైభవంగా నిర్వహించడం ఆనందంగా వుందన్నారు. అమెరికాలోని డల్లాస్ నగరంలో నివసిస్తున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ అధ్యక్షుడు, నాటా సహకార్యదర్శి మరియు తానా 19వ ద్వైవార్షిక సభల కోర్‌కమిటీ సభ్యుడు, నెల్లూరుజిల్లా వాసి కోర్పపాటి శ్రీధర్‌రెడ్డి విశిష్టఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ వున్న కళాకారులను గుర్తించి అమెరికాకు తీసుకువెళ్ళి వారి కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తామన్నారు. కర్ణాటక తెలుగు జర్నలిస్టుల గౌరవాధ్యక్షుడు రావి మోహన్ చౌదరి కూడా మరోఅతిథిగా వేదికపై వున్నారు. జయంత్యోత్సవ కమిటీ ముఖ్య సమన్వయకర్త, 'లాయర్' వారపత్రిక సంగ్రాహకులు తుంగా శివప్రభాత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతియేటా మే నెల మొదటి శనివారం అన్నమాచార్య జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సంగీత కార్యక్రమానికి వ్యాఖ్యతలుగా సహస్ర సభాసింహం బి.వి.నరసింహం, డా॥ మరుపూరు కోదండరామిరెడ్డి అవార్డు కమిటీ కార్యదర్శి వై.శైలజ వ్యవహరించారు. ఉత్సవకమిటీ ఉపాధ్యక్షులు వీరిశెట్టి హజరత్‌బాబు, కార్యనిర్వాహక సభ్యులు నలుబోలు బల రామయ్యనాయుడు, కళాంజలి అనంత్, కనుమూరు శ్రీనివాసులురెడ్డి, సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి, కె.విజయకుమార్, క్లాసిక్ గ్రాఫిక్స్ విష్ణువర్ధన్‌రెడ్డి, గోళ్ళమూడి శ్రీధర్‌రెడ్డి, దువ్వూరు బెనర్జీలు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నెల్లూరు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, సంగీత సాహిత్య సాంస్కృతిక ఆరాధకులు, శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులు అధికసంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు.



శ్రీమతి రాళ్ళపల్లి సుబ్బలక్ష్మి, డా॥ సాయినాథ్, శ్రీమతి భారతీరావ్, శ్రీమతి వి.దేవసేన బృందాలు శ్రావ్యంగా ఆలపిస్తున్న సంకీర్తనలు



అన్నమయ్య సంకీర్తనలతో పరవశింపచేస్తున్న శ్రీమతి వనజలత, శ్రీమతి ఏ.రమాదేవి, శ్రీమతి ఏ.లక్ష్మీప్రసన్నల శిష్యురాళ్ళు




అన్నమయ్య సంకీర్తనలతో పరవశింపచేస్తున్న డి.వి.సురేష్‌రావు శిష్యురాళ్ళు, మృదుమధురంగా సంకీర్తనార్చన చేస్తున్న శ్రీమతి జె.బాలార్క, శ్రీమతి లక్ష్మీభవాని బృందం



అన్నమాచార్య సంకీర్తనలతో అలరింపచేస్తున్న శ్రీమతి కామాక్షి బృందం

శ్రీమతి సత్యవాణి, శ్రీమతి సుజాతల శిష్యబృందంచే అన్నమయ్య సంకీర్తనాగానం




## కాదంటేనే మేలు

మూడోసారి ప్రధాని పదవి చేపట్టడంపై మీడియా సంధిస్తున్న ప్రశ్నల పరంపరకు జవాబుగా 'కాదనను, ఔనను' అని రిమోట్ ప్రధాని మన్మోహన్‌సింగ్ నిస్సిగ్గుగా చేసిన వ్యాఖ్య. రెండు దఫాలు కుంభకోణాధిపతులను వెనకేసుకొచ్చిన నిర్వాకం చాలు! కొంతమంది భోక్తలు యూపీఏకు గుడ్‌బై చెప్పారు. కొత్త భోక్తలను యూపీఏ అవినీతి ప్రభుత్వానికి మద్దతుదారులుగా ఆహ్వానించడమే అవుతుంది 'అవునంటే'.

కరుగూరు రంగనాథం,
నెల్లూరు.

## అవినీతిని పెంచింది కాంగ్రెస్సే!

దేశాన్ని 50ఏళ్లకుపైగా పరిపాలించింది కాంగ్రెస్‌పార్టీయే! ఈ దేశంలో అవినీతికి పునాదులు వేసింది కూడా ఆ పార్టీ విధివిధానాలే! ఆ పార్టీ మొదటి నుండి ఆడుతున్న ఓటుబ్యాంకు రాజకీయాల మూలంగా ప్రజలలో ఇప్పటికీ జాతీయ భావం కంటే కులం, మతం, ప్రాంతీయతత్వం వంటి సంకుచిత భావాలే ఎక్కువుగా వున్నాయి. కాంగ్రెస్ అనే శని వదిలితేగాని ఈ దేశం బాగుపడదు.

సి.రాజీవి, నెల్లూరు.

## ప్రాజెక్టులు వద్దు... పవర్ కావాలి

విద్యుత్ ప్రాజెక్టులు వద్దు... విద్యుత్ మాత్రం కావాలి... విద్యుత్ కోతలు వుండకూడదు. విద్యుత్ ప్రాజెక్టులను చైనాలోనో, పాకిస్థాన్‌లోనో కట్టి మన దేశానికి కరెంట్ తెచ్చుకోలేము కదా! చంద్రుడి మీదనో, అంగారకుడి మీదనో కట్టలేము. విద్యుత్ ప్రాజెక్టులు వద్దన్నప్పుడు విద్యుత్‌ను కూడా వద్దనుకోవాలి. విద్యుత్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఆందోళనలు అర్థరహితం.

సి.వి.పాండురంగారెడ్డి,
పొదలకూరు.

## బెట్టింగులు ఆపండి

ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగేటప్పుడు చిన్నా పెద్ద అన్న తేడాలేకుండా చాలా మంది బెట్టింగులు కడుతున్నారు. ఈజీ మనీ కోసం తాపత్రయపడుతున్నారు. ఇది మంచిపద్ధతి కాదు.

జె.యస్.కె, నెల్లూరు.

# 'ప్రభా'తం

అమెరికా లేదా ఇజ్రాయిల్ పక్కన పాకిస్థాన్ వుందనుకుందాం. అమెరికా లేదా ఇజ్రాయిల్ సరిహద్దు గ్రామాల్లో వుండే పౌరుడొకరు తప్పతాగిన మైకంలో పాకిస్థాన్ హద్దుల్లోకి వెళ్లాడు. పాకిస్థాన్ సైన్యం అతనిని అరెస్ట్‌చేసి, ఫలానా చోట జరిగిన బాంబుపేలుళ్లకు అతడే కారణమంటూ నిందమోపి జైలులో పెట్టింది. కళ్లకు గంతలు కట్టుకున్న పాకిస్థాన్ న్యాయస్థానాలు వాస్తవాలను విచారించకుండానే అతనిని దోషిగా తేల్చేసి ఉరిశిక్ష విధించాయి. పాతికేళ్లకుపైగా అతను పాక్ జైల్లోనే వుండిపోయాడు. ఈ సమయంలో ఆ దేశ ఖైదీలు కొందరు ఆ పౌరుడి మీద దాడి చేస్తే అమెరికా లేదా ఇజ్రాయిల్ దేశాల స్పందన ఎలా వుంటుంది? పాకిస్థాన్ మెడమీద కత్తిపెట్టి తమ పౌరుడిని తమ దేశానికి రప్పించుకుని మెరుగైన వైద్యం అందించివుండేవాళ్లు. ఒకవేళ ఆ పౌరుడు మరణిస్తే ఆ దేశాలు పాకిస్థాన్ అంతు చూసేవి.

మరి భారతదేశ పాలకులు ఏమిచేసారు? సరబ్‌జిత్ సింగ్ అనే నిరపరాధిని అన్యాయంగా అరెస్ట్ చేసి అక్రమంగా జైలులో పెట్టి, అత్యంత ఘోరంగా చిత్రహింసలు పెట్టి, ఉరిశిక్ష పేరుతో మానసికంగా క్షోభపెట్టి, చివరకు పాకిస్థాన్ ఖైదీలు అతనిని దారుణంగా కొట్టి, కళ్లు, కిడ్నీలు, గుండె, మెదడు లేని అతని పార్థివదేహాన్ని మనకు అప్పగిస్తే అధికారిక లాంఛనాలతో మనం అంత్యక్రియలు జరుపుకున్నాం. మన పౌరుల భద్రతకు మన పాలకులు ఇస్తున్న ప్రాధాన్యత ఇది. మన దేశ పాలకులు ఎంత చచ్చుగా వ్యవహరిస్తున్నారనడానికి ఇది మచ్చు తునక.

## చచ్చు పరిపాలన



**నెహ్రూ హయాం నుండి మన పాలకులు అవలంబిస్తున్న చచ్చు విధానాలు దేశానికి చేటుగా మారుతున్నాయి. జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారు. ఓట్ల బ్యాంకుల మీదున్న ఆసక్తి దేశ భద్రతపై లేకుండా పోయింది.**

పాకిస్థాన్‌లోనే బాలికల హక్కుల పోరాట యోధురాలు యూసఫ్‌జాయ్ మలాలా(14) తాలిబన్ తీవ్రవాదుల దాడిలో మృత్యుముఖంలోకి వెళితే లండన్ ఆసుపత్రిలో చేర్పించి బ్రతికించారు. మరి అదే పాకిస్థాన్‌లో సరబ్‌జిత్ సింగ్‌పై దాడి జరిగి కోమాలోకి వెళితే ఇటు భారత దేశానికీ పంపించలేదు, అలాగని విదేశాలకూ మెరుగైన వైద్యం కోసం పంపించలేదు. దాయాది దేశం పట్ల పాకిస్థాన్ ఎంత కర్కశంగా వ్యవహరిస్తుందన్నది దీని ద్వారా బయటపడుతుంది.

పాకిస్థాన్ సైనికులు మన సరిహద్దుల్లోకి ప్రవేశించి మన సైనికుల తలలు నరికితే, దానికి ప్రతిస్పందన నామమాత్రంగా వుండింది. చైనా బలగాలు మన భూభాగంలోకి చొచ్చుకొచ్చి శిబిరాలు ఏర్పాటు చేసుకుంటే, దానిని స్థానిక సమస్య అంటూ సాక్షాత్తూ ప్రధానమంత్రే ప్రకటించడం మన చేతగాని తనానికి నిదర్శనం. అయితే ద్వైపాక్షిక చర్చల ద్వారా చైనా దళాలు వెనక్కి తిరిగాయి కాబట్టి సరిపోయింది. లేదంటే మన పాలకులు దీనిని స్థానిక సమస్యగానే మిగిల్చి దేశానికి పెద్ద సమస్యగా శాశ్వతంగా తయారుచేసి పెట్టేవాళ్ళు.

మన పరిపాలన ఎంత సమర్థవంతంగా వుంటే మన విదేశాంగ విధానం అంత పటిష్టంగా వుంటుంది. ఒక చెంపను కొడితే రెండో చెంప చూపించమన్న గాంధీజీ సిద్ధాంతాలు పనిచేసే కాలం కాదిది. అవతలివాడు ఒక చెంపమీద కొట్టాలనుకునే లోపే మనం రెండు చెంపలు వాయించిపెట్టాలి. ఇజ్రాయిల్ చాలా చిన్నదేశం. కాని చుట్టుపక్కల దేశాలెందుకు భయపడుతున్నాయి? వారి జోలికెవరన్నా వస్తే అంత సులభంగా వదలరు. అమెరికాలో ఒకే ఒక పెద్ద దాడి జరిగింది. అల్‌ఖైదా తీవ్రవాదులు వరల్డ్‌ట్రేడ్ సెంటర్ భవనాలను విమానాలతో కూల్చేసారు. ఈ దాడిలో అమెరికా పౌరులు 3వేల మంది చనిపోయారు. అమెరికా ఆఫ్ఘనిస్థాన్‌ను, పాకిస్థాన్‌ను అణువణువు జల్లెడపట్టి అంతర్జాతీయ ఉగ్రవాది ఒసామా బిన్‌లాడెన్‌ను మట్టుబెట్టింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో అమెరికా అంతటి దృఢవైఖరితో వుంది. మన దేశంలో పార్లమెంట్ మీద, ముంబై మీద దాడులు జరిగాయి. నిందితులు పట్టుబడ్డారు. ఏళ్ల తరబడి విచారణ జరిగింది. న్యాయస్థానాలు నిందితులకు ఉరిశిక్ష వేసినా అమలు చేయడానికి మీనమేషాలు లెక్కించారు. స్థిరత్వం, దృఢత్వం వున్న ప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి కాకపోయి వుంటే అజ్మల్ అమీర్ కసబ్, మహ్మద్ అఫ్జల్‌గురు లకు ఇప్పటికి కూడా ఉరిశిక్ష అమలుచేసేది అనుమానమే!

మన విదేశాంగ విధానం మొదటి నుండి లోపభూయిష్టమే. స్వాతంత్ర్యం ఇచ్చారనే కాని బ్రిటీషోళ్లు ప్రశాంత భారతదేశాన్ని బదులు అశాంత భారత దేశాన్ని మిగిల్చి వెళ్లారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించారు. మతం పేరుతో ఏర్పడ్డ పాకిస్థాన్ మనకు పక్కలో బల్లెంలా తయారయ్యింది. తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో దేశాన్ని అటు పూర్తి ప్రజాస్వామిక దేశంగా చేయలేదు... ఇటు సోషలిస్టు దేశంగానన్నా మార్చలేదు. రెండు పడవల మీద కాళ్లు అన్నట్లుగా ప్రజాస్వామ్య దేశంలో సోషలిస్ట్ విధానాలను అవలంభించసాగారు. ప్రజాస్వామ్య దేశంగా వుంటూనే కమ్యూనిస్టు రష్యాతో చెలిమి సాగించి, తద్వారా అమెరికాకు దూరమయ్యాము. మన మీద అక్కసుతో అమెరికా పాకిస్థాన్‌ను మన మీదకు ఎగదోయసాగింది. నెహ్రూ హయాంలోనే చైనా యుద్ధంతో చాలా నష్టపోయాము. ఇక ఇందిరాగాంధీ హయాంలో పాకిస్థాన్ విభజన మనకే చేటు తెచ్చింది. మన భూభాగానికి చెందిన పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే వుంది. తీవ్రవాద శిబిరాల నిర్వహణకు ఉపయోగపడుతుంది.

ఇతర దేశాలలో పాలకులకు మన దేశ పాలకులకు ఒక్కటే తేడా! ఇతర దేశాల నాయకులు తమ దేశాభివృద్ధి గురించి, మిగతా దేశాల కంటే మిన్నగా తమ దేశాన్ని తీర్చిదిద్దడం గురించి ఆలోచిస్తారు. కాని మన పాలకులు తదుపరి ఎన్నికలలో కూడా మేమే అధికారంలోకి రావాలనే దిశగా ఆలోచిస్తారు. మన పాలకులలో దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాల స్వార్థమే ఎక్కువ. వీళ్లకు దేశం ఏమైపోయినా ఫర్వాలేదు... దేశపౌరులు శత్రుదేశాల జైళ్లలో చనిపోయినా పట్టించుకోరు. శత్రుసైనికులు మన దేశంలోకి జొరబడి మన సైనికుల తలలు తెగనరికినా చీమకుట్టినట్లు కూడా వుండదు. పరిహద్దు దేశ సైనికులు మన భూభాగంలోకి చొచ్చుకు వచ్చినా అది పెద్ద సమస్య కాదంటారు. ఎక్కడన్నా దేశీయంగా ఓటు బ్యాంకుకు గండి పడుతుందంటే మాత్రం రిజర్వేషన్‌లు, సబ్‌ప్లాన్‌లు అంటూ కొత్త స్కీంలతో పరుగులు తీస్తారు. మన పాలకులకు ఓట్ల బ్యాంకుల మీదున్నంత ప్రేమ దేశం మీద వుండదు. అందుకే దేశం ఈ విధంగా తగలబడుతుంది. భరతమాతా వర్ధిల్లు...!

## 'అంతర్'జాతీయం

- సరబ్‌జిత్ సింగ్ పై దాడి ఘటనలో లాహోర్‌లోని కోట్‌లఖ్‌పత్ జైలుకు చెందిన ముగ్గురు సీనియర్ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. జైలు సూపరింటెండెంట్, అదనపు సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్‌లను సస్పెండ్ చేసారు.
- అమెరికా తయారు చేసిన హైపర్‌సోనిక్ విమానం శబ్దంకన్నా ఐదురెట్ల వేగంతో ప్రయాణించి చరిత్ర సృష్టించింది. 'ఎక్స్‌51-ఎవేవ్ రైడర్'గా పిలిచే మానవ రహిత విమానాన్ని బోయింగ్ సంస్థ రూపొందించింది.
- శాసన కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల బాధ్యతల్లో సమతుల్యం వుండాలని రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ అభిప్రాయపడ్డారు. కలకత్తా హైకోర్టు 150వ సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ మూడు ప్రధాన వ్యవస్థల మీదే పార్లమెంటరీ ప్రజాస్వామ్య విజయం ఆధారపడి వుందన్నారు.
- షిరిడిలోని శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ పాలనా వ్యవహారాలు చూసేందుకు కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని బాంబే హైకోర్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కమిటీ సభ్యుల నియామకాలను కొత్త మార్గదర్శకాల ద్వారా చేపట్టాలని నిర్దేశించింది.
- మలేషియా పార్లమెంట్ ఎన్నికలలో అధికార బరిసాన్ నేషనల్ సంకీర్ణ కూటమి అధికారాన్ని నిలుపుకుంది. 222స్థానాలకు గాను ఈ కూటమి 112 చోట్ల గెలిచింది.
- తమిళనాడులో వివాదాస్పద అణువిద్యుత్ ప్లాంట్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. కూడంకుళం అణువిద్యుత్ ప్లాంట్ నిర్మించేందుకు సుప్రీంకోర్టు పచ్చజెండా వూపింది. ఈ ప్లాంట్ వల్ల ప్రజలకు ఎలాంటి హానీ వుండదని నిపుణుల అభిప్రాయాలు తీసుకున్నాక జస్టిస్ రాధాకృష్ణన్, జస్టిస్ దీపక్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈమేరకు నిర్ణయం తీసుకుంది.
- పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మాజీక్రికెటర్, పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తీవ్రంగా గాయపడ్డారు. 7వ తేదీ లాహోర్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభ వేదిక కూలిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాల య్యాయి.

## వార్త వ్యాఖ్య

వార్త :- ఇక జైళ్లలో ట్రింగ్... ట్రింగ్.
– ఏడు కేంద్రకారాగాలలో ఖైదీలకు ఫోన్ సౌకర్యం.
వ్యాఖ్య :- **అల్ రెడీ వీఐపీలకు సెల్ సౌకర్యం అమలులో వుందిగా!**

వార్త :- సిబిఐ అంటే క్రెడిబులిటీలేని బ్యూరో.
– బీజేపీ నేత వెంకయ్యనాయుడు.
వ్యాఖ్య :- **సిబిఐకు మిమ్మల్ని అడిగి పేర్లు పెట్టి వుండాల్సింది.**

వార్త :- కాంగ్రెస్, టీడీపీ కుమ్మక్కు నిజమే. – దాడి వీరభద్రరావు.
వ్యాఖ్య :- **తెలుగుదేశంలో వున్నప్పుడు మీరూ ఆ కుమ్మక్కులో భాగమే కదా!**

వార్త :- ఎస్సీ వర్గీకరణకు పోరాటం ఉధృతం. – మందా కృష్ణ
వ్యాఖ్య :- **మీరూ కేసీఆర్‌లాగా పార్ట్‌టైం పోరాటాలు చేస్తున్నారే!**

వార్త :- కిరణ్ ప్రభుత్వాన్ని బాబే కాపాడుతున్నారు. – షర్మిల.
వ్యాఖ్య :- **ఎంతయినా ఇద్దరూ ఒకే జిల్లావాళ్లుగా!**

వార్త :- మానవ సంబంధాన్ని శాసిస్తున్న డబ్బు. – జస్టిస్ బి.చంద్రకుమార్.
వ్యాఖ్య :- **'డబ్బుంటే సుబ్బిగాడినే సుబ్బరాజుగారంటారు' అనే పాట వినేదా?**

వార్త :- పదవి కోసం ఎవరికీ అర్జీ పెట్టుకోలేదు. – సీఎం కిరణ్.
వ్యాఖ్య :- **లాటరీలో వచ్చిందంతే...**

వార్త :- సీఎం, మంత్రుల మధ్య విభేదాల్లేవ్. – మంత్రి టి.జి.వెంకటేష్.
వ్యాఖ్య :- **ఒక వర్గం మంత్రుల మధ్య అని అనండి.**

వార్త :- బొగ్గు కుంభకోణం నివేదికను కేంద్రం మార్చేసింది.
– సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్న సిబిఐ.
వ్యాఖ్య :- **నివేదికను మార్చకపోతే మిమ్మల్ని మార్చివుండేసేవాళ్లుగా!**

వార్త :- ఏడాదిపాటు విద్యుత్ కోతలే!
– సీఎంకు స్పష్టం చేసిన విద్యుత్ సంస్థలు.
వ్యాఖ్య :- **ఇప్పటికే కోతలకు అలవాటుపడిపోయారులే!**

PDF Compressor Free Version



# నెల్లూరు కబుర్లు

## ఏఎస్పీకి స్థానచలనం



జిల్లాలో అదనపు ఎస్పీగా పని చేస్తున్న టి.చంద్రశేఖర్ బదిలీఅయ్యారు. హైదరాబాద్ ఈస్ట్‌జోన్ అదనపు డిసిపిగా ఆయనను బదిలీచేస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2011 డిసెంబర్ 30వ తేదీన చంద్రశేఖర్ నెల్లూరు ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఏడాది నాలుగు నెలలపాటు ఎలాంటి వివాదాలు, ఆరోపణలు లేకుండా పని చేసారు. జిల్లాలో జరిగిన పలు కేసుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని వాటిని ఛేధించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేయడమే కాకుండా నెల్లూరులో ఫలానా ఆయన చెబితే ఏఎస్పీ పనిచేస్తాడనే పేరు తెచ్చుకోలేదు. ఆయన స్థానంలో ఏఆర్ ఏఎస్పీ ఐఆర్ఎస్ మూర్తికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలప్పగించారు.

## డిటిసీ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు ఉపరవాణా కమీషనర్(డిటీసీ)గా ఎ.మోహన్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగరంలోని భక్తవత్సలనగర్‌లో ఉన్న కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. మోహన్ విజయవాడ డిటిసీగా పనిచేస్తూ బదిలీపై నెల్లూరుకు వచ్చారు. గతంలో డిటీసీగా పనిచేస్తున్న ప్రసాదరావు హైదరాబాద్ ఉపరవాణాశాఖ ప్రధాన కార్యాలయానికి జాయింట్ కమీషనర్‌గా పదోన్నతిపై వెళ్ళారు.

### 'దేశం'తోనే...

## ముస్లింల అభివృద్ధి



సమావేశంలో పాల్గొన్న సోమిరెడ్డి, లాల్‌జాన్‌బాషా, బీద రవిచంద్ర

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ముస్లీం అభివృద్ధికి కృషి చేస్తామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాల్‌జాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు కోటమిట్టలోని షాదీ మంజిల్ ప్రాంతంలో టిడిపి మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో మైనార్టీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లాల్‌జాన్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే ముస్లీంలను దగ్గర చేర్చుకుంటుందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే మసీదుల మరమ్మత్తులకు ఐదు లక్షల రూపాయలు వరకు రుణాలు ఇస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ టిడిపి పాలనలో ఉర్దూ టీచర్ల పోస్టులను భర్తీ చేశామన్నారు. టిడిపి మైనార్టీ అధ్యక్షుడు అమీర్‌బాబు మాట్లాడుతూ టిడిపి పాలనలోనే ముస్లీంలకు ప్రత్యేకగుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కిరణ్ సర్కారు ప్రవేశపెట్టిన అమ్మహస్తం పథకానికి రెండువేల కోట్ల నిధులు ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. పార్టీజిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ ముస్లీంలకు మొదట డిక్లరేషన్ ప్రకటించింది తెలుగుదేశంపార్టీనే అన్నారు.

ఈ సమావేశానికి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మున్వర్ అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, అనూరాధ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, ఆసిఫ్, సంపత్‌రాజు, అంచెలవాణి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్!

2.10లక్షల విలువ కలిగిన 105 కిలోల గంజాయి బస్తాలను నిల్వచేసి, రవాణా చేస్తున్న నిందితులను ఇటీవల పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఈనెల 6న జిల్లా ఎస్పీ బి.వి. రమణకుమార్ అభినందించారు. మనుబోలు పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్సై మారుతీకృష్ణ, కానిస్టేబుల్స్ వాసు, నావూరయ్య, బాస్కర్, శ్రీధర్, ప్రసాద్, మోహన్, గూడూరు గ్రామీణ సిఐ వేమారెడ్డి, గూడూరు డిఎస్పీ చౌడేశ్వరిలను ఈ సందర్భంగా అభినందించి రివార్డులు అందించారు.



### జగద్గురు ఆదిశంకర

## జయంత్యుత్సవాలు


నెల్లూరులోని శ్రీ పినాకిని విద్యాపీఠం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకర జయంత్యుత్సవాలు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు నెల్లూరు ట్రంకురోడ్డులోని టివిఎస్ కళ్యాణ సదన్ నందు జరుగనున్నాయి. 15వ తేదీ తిరుపతి కేంద్రీయ వేద విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి డాక్టర్ సన్నిధానం సుదర్శనశర్మచే 'ఉపనిషత్ ఉద్బోధ' జరుగుతుంది. 16వ తేదీ సంస్కృతి ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ ములుకుట్ల సుబ్రహ్మణ్యేశ్వరశర్మ 'మంత్రమాతృకా పుష్ప మాలాస్తవః', 17వ తేదీ విశ్రాంత తెలుగు ప్రధానపండితులు బ్రహ్మశ్రీ విద్వాన్ అగస్త్యరాజు సుబ్బరావు 'శివానందలహరి', 18వ తేదీ, 19వ తేదీ విశ్రాంత సంస్కృతాంధ్రాచార్యులు డాక్టర్ పుల్లాబొట్ల వెంకటేశ్వర్లు 'వేదసందేశము', 'భరతుని భాతృభక్తిలోని వేదాంత విశేషము'లపై ఉపన్యసిస్తారు. సాయంత్రం 6.30గంటల నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 15వతేదీ ఉదయం 9గంటలకు 'లక్ష్మీగణపతి హోమము', 17వ తేదీ ఉదయం 10గంటల నుండి 'లలితా సహస్రనామ కుంకుమార్చన', 18వ తేదీ ఉదయం 9 గంటల నుండి 'శ్రీ మహావిద్యాహోమము', 19వ తేదీ ఉదయం 11 గంటల నుండి 'వేదపండితసభ-సమ్మానములు' జరుగుతాయని విద్యాపీఠం అధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు తెలియజేస్తున్నారు.

## 'కమలం' పార్టీలో నెల్లూరుకు పెద్దపీట



బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నెల్లూరుకు చెందిన సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి నియమితులయ్యారు. బీజేపీ అగ్రనేత యం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డిల ఆశీస్సులతోనే ఆయనను ఈ పదవి వరించింది. నెల్లూరురూరల్ చిన్నచెరుకూరుకు చెందిన సురేష్‌రెడ్డి ఆరెస్సెస్ కార్యకర్త స్థాయి నుండి ఎదిగారు. జిల్లాలో ఏబివిపి బలోపేతానికి కృషిచేసారు. 1984 నుండి బీజేపీలో అనేక పదవులు నిర్వహిస్తూ వచ్చారు. రెండు పర్యాయాలు బీజేపీ జిల్లా అధ్యక్షుడుగా పనిచేసారు. 2006 నుండి బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధిగా పనిచేస్తూ ఇప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. సురేష్‌రెడ్డికి పదవి వచ్చిందని తెలియగానే ఆయన అనుచరులు, బీజేపీ కార్యకర్తలు నెల్లూరులో భారీఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అలాగే జిల్లాకు చెందిన కె.కోటేశ్వరరావు, విజయలక్ష్మిలను పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా, పార్టీ మాజీజిల్లా అధ్యక్షుడు కర్నాటి ఆంజనేయరెడ్డిని అధికార ప్రతినిధిగా, మిడతల రమేష్, గడ్డం లక్ష్మీనారాయణ, వెంపులూరు భాస్కర్‌గౌడ్, రంగినేని కృష్ణయ్యలను రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా ఎంపిక చేసారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తాచాటిన నారాయణ



తరుణ్ జస్టిస్



హర్ష



సాయి హరీష్



సాయివినోద్‌కృష్ణ

ఇంటర్... ఎంసెట్... ఐఐటి... ఏ ఫలితాలు వస్తున్నా 'నారాయణ' విజయపతాకం సిద్ధంగా వుంటుంది గర్వంగా రెపరెపలాడడానికి. మంగళవారం విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాలలో నెల్లూరు నారాయణ విద్యార్థులు అసాధారణ ప్రతిభ చూపి ర్యాంకుల మోత మోగించారు. హరనాథపురంలోని నారాయణ విద్యాసంస్థల జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తమ విద్యార్థి తరుణ్ జస్టిస్ 360కి గాను 321మార్కులతో ప్రథమస్థానంలో నిలిచాడన్నారు. అలాగే బి.హర్ష 309, సి.సాయి హరీష్ 300మార్కులతో తర్వాతి స్థానాల్లో నిలిచినట్లు వెల్లడించారు. బి.సాయివినోద్ కృష్ణ 292, పి.లాలస 291, ఎస్.కె.అబ్దుల్‌గఫార్ 283, వి.సాయిసాత్విక్ 281, మనోజ్‌చంద్ర 280, శివకుమార్ 271, ఎన్.అవినాష్ 268, ఇ.గురురాజసుధీర్ 266మార్కులు సాధించారు. 300మార్కులకు పైగా ముగ్గురు, 250కు పైన 14మంది, 200లకు పైన 42మంది, 175కుపైన 55మంది, 150కుపైన 75మంది, 113మార్కులకుపైన 104 మంది సాధించారన్నారు. ఈ సమావేశంలో అకడమిక్ డీన్ డాక్టర్ వై.విజయశేఖర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

**మేటిస్థానాల్లో నారాయణ విద్యార్థులు:** తమిళనాడు రాష్ట్రం రాయవేలూరు, చెన్నైలలో వున్న "విట్" ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిలభారత ప్రవేశపరీక్షల్లో ర్యాంకులు సాధించడం ప్రతి ఒక్కరు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు. అలాంటిది విట్-2013 ఫలితాల్లో మేటిస్థానంలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు నిలిచారని జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అకడమిక్ డీన్ వై.విజయశేఖర్‌రెడ్డిలు తెలిపారు. నెల్లూరులోని నారాయణ కళాశాలల విద్యార్థులు తరుణ్, రాకూబ్‌ఖాన్ 404, 987వ ర్యాంకులు సాధించారు.

## అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు

### -: డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి :-

పోలీసులు అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని నెల్లూరు నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్యపై పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీసుశాఖలో ఒకరిద్దరు చేసిన పొరపాట్లు వల్ల అందరిపై చెడు అభిప్రాయం పడుతుందన్నారు. సమస్యలను ప్రజలు తన నెంబరు 94407 96303కు ఫోన్‌చేసి తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరు నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఆవులను బందెలదొడ్డికి తరలించాలని నెల్లూరు ట్రాఫిక్ సౌత్, నార్త్ సిఐలు ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డిలకు సూచించారు. రోడ్డు మార్జిన్, తోపుడు బండ్ల వ్యాపారులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే వ్యాపారం చేసుకునేలా చూడాలన్నారు. ఆటోలు, సిటీబస్సులను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సిఐలు ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.సురేష్‌కుమార్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### వంశీచరణ్‌కు...

## అమర్త్యసేన్ అవార్డు



ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త డాక్టర్ అమర్త్యసేన్ పేరిట కేంద్ర మానవ వనరుల శాఖ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక అవార్డు ఈసారి కావలి వాస్తవ్యులు వకుళాభరణం వంశీచరణ్‌కు వచ్చింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న వంశీచరణ్ కావలి విశ్వోదయ, జవహర్‌భారత్ కళాశాల విద్యార్థి కావడం తమకెంతో గర్వకారణంగా వుందని ఈ సందర్భంగా విశ్వోదయ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయిని సి.శారద తెలిపారు. ఆయన వరంగల్‌లో ఇంజనీరింగ్, జంషెడ్‌పూర్‌లో ఎంబిఏ చదివి బెంగుళూరులోని హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసారు. తదుపరి అమెరికాలో ఎం.ఎస్ చదివి న్యూయార్క్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్శిటీలో పనిచేస్తూ యువశాస్త్రవేత్తలకు ఇచ్చే డాక్టర్ అమర్త్యసేన్ అవార్డును ఈయన పొందనుండడం నెల్లూరుజిల్లా గర్వించదగిన విషయం. గొప్ప సాహిత్య విమర్శకులుగా పేరొందిన వకుళాభరణం రామకృష్ణ, డాక్టర్ లలితమ్మలు వంశీచరణ్ తల్లిదండ్రులు. అటు తల్లిదండ్రులకు జన్మస్థలానికి జాతీయస్థాయిలో పేరుతెచ్చిన వకుళాభరణం వంశీచరణ్‌కు "లాయర్" ప్రత్యేక అభినందనలు.

## పోలీస్‌లో బదిలీల అలజడి

జిల్లా పోలీస్‌శాఖలో బదిలీల అలజడి మొదలైంది. జిల్లాలో వివిధ స్టేషన్లకు సంబంధించి 15 నుండి 20మంది వరకు ఎస్ఐల బదిలీలు జరిగే అవకాశమున్నట్లు సమాచారం రావడంతో మెరుగైన పోస్టింగ్‌ల కోసం పలువురు ఎస్ఐలు ప్రయత్నిస్తున్నారు. గతంలో బదిలీలంటే నెల్లూరు నగరంలో పోస్టింగ్ కోసం డిమాండ్ వుండేది. అయితే నగరంలో ప్రతి స్టేషన్‌కు సిఐ వచ్చాక ఇక్కడ పోస్టింగ్‌లకు డిమాండ్ తగ్గిపోయింది. జాతీయ రహదారి వెంబడి వుండే కావలి, బోగోలు, కొడవలూరు, వెంకటాచలం, చిల్లకూరు, సూళ్లూరుపేట, తడ పోలీస్ స్టేషన్లకు ఎస్ఐలుగా వెళ్లేందుకు పలువురు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఎస్పీ మాత్రం ఎలాంటి పైరవీలకు లొంగకుండా ఎస్ఐల బదిలీల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

## ముగిసిన ఎంసెట్

ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చరల్ కోర్సులలో ప్రవేశానికి గాను శుక్రవారం నిర్వహించిన ఎంసెట్-2013 నెల్లూరులో ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 28 కేంద్రాలలో ఎంసెట్‌ను నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగానికి 21 కేంద్రాలు, మెడికల్‌కు 7కేంద్రాలను కేటాయించడం జరిగింది. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఇంజనీరింగ్ పరీక్ష, మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు మెడిసిన్ పరీక్ష నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు పరీక్షా కేంద్రాలను సందర్శించాయి. నెల్లూరులోని సర్వోదయ, విఆర్ కాలేజీ, విక్రమ సింహపురి యూనివర్శిటీ, చంద్రారెడ్డి కాలేజీ, కృష్ణచైతన్య కాలేజీ, మహిళా పాలిటెక్నిక్ కాలేజీ, డికెడబ్ల్యు, జగన్స్ కాలేజీ, ఎస్ఆర్‌కె స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, సెయింట్ పీటర్స్ స్కూల్, నార్తురాజుపాళెంలో శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ, బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కాలేజీ, గంగవరం వద్ద గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ, వెంకటాచలంలో క్యూబా ఇంజనీరింగ్ కాలేజీ, చింతారెడ్డి పాళెంలో అల్‌హుదా పాలిటెక్నిక్ కాలేజీ తదితర కేంద్రాల్లో ఎంసెట్ పరీక్షలు నిర్వహించారు.


జాతీయ పోటీ పరీక్షా విధానం మారినా 2013 JEE Main ఫలితాలను నిర్దేశించాం.. నిరూపించాం..
'ఆలిండియా ఫస్ట్ మార్క్' తో శ్రీచైతన్య నారాయణ
345
360
Always No.1
341
360
M. Viswa Virinchi
H.T. No. 80525759
OWAIS KHAN Mohammed
H.T. No. 80527259
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 320 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 32
331 330 330 330 327 326 326 326 325 325
325 325 324 323 323 323 322 322 322 322




## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 300 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు 134

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 318 G. Srujan Raj | 318 Faran Ahmed | 317 Ch. YNSA Karthik | 316 K. Nagaraja | 316 K. SUMA | 316 J. Thejesh Venkata | 316 SK Bharat | 316 Y.SSV Sasi Kiran | 315 M. Gupta | 315 A. Raghava Sharma | 315 G. Harinath Reddy | 315 K. Venkata Adithya | 315 K. Sai Santosh | 315 A. Ravi Chandra | 315 Akshit Rehan |
| 314 SAKSHI AGARWAL | 314 P. Anand | 314 Sahil Grover | 313 G. Nihal | 313 P. S. Samba Shiva | 313 B. Dharma Teja | 312 N. NAGA SINDHU | 312 CH. SURYA TEJA | 311 Ch. Sai Siril Reddy | 311 L. RAHUL | 311 P. S. Sandeep Reddy | 311 D. Manideep | 311 GKRS Durga Prasad | 310 T. Sai Rohit | 310 Shubham Sikka |
| 310 K. Devanshu | 310 P. NIRAJ | 310 P. Varad | 310 A. Chakraborty | 310 PRAGJNESH. C | 310 VIBHOR GUPTA | 310 P. Sai Kishan | 310 B. Nishit Reddy | 310 J. Jeevan Shankar | 310 A. Varun Kumar | 310 M.S. Krishna Reddy | 310 N. Narsimha Chaitanya | 310 Lakshay Goel | 310 Harish Babu | 309 Kulakarni Kaushik |
| 309 Harsha B | 309 SAMYA SEN | 309 S. Kranthi Chaitanya | 309 AKASH GARG | 308 T.S. Chandrakanth | 308 V.V. Krishna | 307 K. Manasa Reddy | 307 T. Akhil | 307 Sri Konda Sandeep | 307 P.V. ADITHYA | 307 M. Karthik Dixit | 306 Ch. Anil | 306 B.S. Nagendhar Reddy | 306 D. Manikanta Reddy | 306 B. Pavan Reddy |
| 306 P. Akhil | 305 RAJAT GARG | 305 A. Sai Charita | 305 A. Anirudh | 305 B.Chiranjeevi Sri Rohit | 305 Ch. Pramod | 305 NVSS Krishna Chaitanya | 305 Abhay Kumar Singh | 304 M.M. Kumar Reddy | 304 M.M. Prabhu Charan | 304 B. Akhil Reddy | 304 B. RAJA REDDY | 304 LAKSHAY GARG | 304 CHINMAY JHA | 304 Abhishek Rudedamani |
| 303 Y. NANDAN MITTAL | 303 G. Tulasi | 302 G. RAMA TEJA | 302 K. Sumanth | 302 C. SOORAJ REDDY | 302 E. Swetha Priya | 302 M. SPOORTHI | 301 MVL RAJENDRA | 301 SK Khadar Basha | 301 K. Dinesh | 301 T.S. Vasanth Reddy | 301 G. SAI KRISHNA | 301 GNS JAGADISH | 301 K. Rohit Kumar | 301 M. Sunith Reddy |
| 301 Satish Kumar Reddy | 300 MS Venkata Siddarth | 300 Pranav Vaish | 300 K. Harikrishna Sai | 300 E. Venkata Sesha Sai | 300 B. Ravi Kishore | 300 M. KULADEEP | 300 SVS SURAJ | 300 K. Goutham Reddy | 300 Sai Harshit | 300 K. Vinith Chinmay | 300 SAMYAK JAIN | 300 G. Sudheer Kumar Reddy | | |

ఇంతటి అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి
శుభాభినందనలు

### 300 పైగా మార్కుల సాధించిన వారి విశ్లేషణ

| మార్కులు | విద్యార్థుల సంఖ్య | మార్కులు | విద్యార్థుల సంఖ్య |
|---|---|---|---|
| 345 ఆపై | 1 | 320 ఆపై | 32 |
| 341 ఆపై | 2 | 315 ఆపై | 47 |
| 335 ఆపై | 2 | 310 ఆపై | 75 |
| 330 ఆపై | 6 | 305 ఆపై | 101 |
| 325 ఆపై | 13 | 300 ఆపై | 134 |

జేఈఈ పరీక్షలో వచ్చిన మార్కులకు అనుగుణంగా JEE - Main, Advanced లలో ఆలిండియా 10 లోపు, 100 లోపు ర్యాంకులే లక్ష్యంగా
IIT దిగ్గజాలు ఒక్కటిగా... సరికొత్త రికార్డులకై ఒకే వేదికగా..

**మైనా బ్యాచ్ CO IPL ప్రోగ్రామ్ అడ్మిషన్లకై సంప్రదించండి :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సైఫాబాద్ లక్డీకాపూల్ (మెయిన్) హైదరాబాద్ | కావూరి హిల్స్ మాదాపూర్ హైదరాబాద్ | మయూరి భవన్ గురునానక్ కాలనీ, విజయవాడ. | వేదవ్యాస్ భవన్ ఆసిల్‌మెట్ట, వైజాగ్. | వేదవ్యాస్ భవన్ రాఘవేంద్రనగర్ తిరుపతి. | ధనలక్ష్మీపురం నెల్లూరు. |
| 9247088401 | 9248080813 | 9246495924 | 9290835183 | 9908638027 | 9912343803 |

### JEE- ADVANCED- 2013 కు
వివిధ కేటగిరీలలో అర్హత సాధించిన మా విద్యార్థులు

| | |
|---|---|
| OC 113 మార్కులు ఆపై | 8922 |
| OBC 70 మార్కులు ఆపై | 5694 |
| SC 50 మార్కులు ఆపై | 1598 |
| ST 45 మార్కులు ఆపై | 678 |

# శ్రీచైతన్య నారాయణ IIT అకాడమి

Eye Ads

PDF Compressor Free Version

## కదంబం

### కాలం..!

వేణుసంకోజు
నల్లగొండ, 99484 19881.

మనిషితో ఎడతెగని సంభాషణకు నెలవు
మనిషిలో తిష్టవేసే సంవేదన కెరవు
సర్వే సర్వత్ర-మనిషి కిందుమీదులా -
పరివ్యాప్తం చెందే ప్రాణవాయువు కాలం!

మహా బాగా మనికిని నిలదీస్తూనే
అదే పనిగా వింత ఉనికితో వలపోస్తూనే
నిత్యం మగ్నమయ్యే కాలం -
సత్యశోధనల సమవాకారం!

దేవుడైతే కావచ్చునేమోగాని -
దేనికీ మౌనసాక్షి కానిదే కాలం
వరాలిస్తుందనుకొనే శక్తి వల్ల
సంభవాసం భవం - వైకల్పికం గాని
ఉద్యమించే ప్రతి ప్రాణికి
ఊపిరిపోస్తూ నిలిచేదే కాలం!

కాదన్నా-అవునన్నా-
చావు పుట్టుకల మాయలజాడ
కాలం-హొకచిత్ర-విచిత్ర రంగులనీడ
సతతం వెలుగు చీకట్ల క్రీడల తెగనాడే
శతాబ్దాల ఆటుపోటుల -
సంఘర్షణలవాడి!

విశ్వ రహస్యాలసారం-మూలం కాలం
సమస్తానేక వినిర్మితులకాలవాలం-కాలం!

## ఆంటోనికి తలంటిన సోనియా!

### గల్పిక

అది రేప్‌ల రహిత నగరంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఢిల్లీ మహానగరం. ఆ నగరంలో టెన్‌జనపథ్. యువరాజు రాహుల్‌గాంధీ అప్పుడే సైకిల్ తొక్కుకుంటూ బయటకు పోబోయాడు. అంతలో బేటా ఆగు అంటూ సోనియాగాంధీ వచ్చింది. ఎక్కడకు వెళుతున్నావని అడిగింది. అలా రోడ్ల మీదకు వెళ్లొస్తానమ్మా... కళారాణి లాంటి వాళ్లు కనిపిస్తారేమో... వాళ్లు కథలు చెబితే వింటాను. జనాలకు చెప్పడానికి పనికొస్తాయని అన్నాడు రాహుల్. సోనియా వుండి... కళారాణి కథలు ఏ కాశీమజిలీ కథల బుక్కులో చదివినా దొరుకుతాయి... నువ్వు ముందు కర్ణాటక ఎన్నికల ప్రచారానికి పో... అని అంది. దానికి రాహుల్... నేను పోలేనమ్మా... నేను ఎక్కడ ఎన్నికల ప్రచారానికి వెళ్లినా అక్కడ కాంగ్రెస్ ఓడిపోతుందంటూ ఎగతాళి చేస్తున్నారని వాపోయాడు. అందుకు సోనియా... రాహుల్, నువ్వింకా రాజకీయాలలో చాలా ఎదగాలమ్మా... ఎండాకాలంలో బకెట్‌ను బయటపెడితే నీళ్లతో నిండదు. వర్షం పడేటప్పుడే పెట్టాలి. ఆ బకెట్ నీళ్లు మనమే పట్టామని చెప్పాలి. ఓడిపోతుందని ముందే తెలిసిన రాష్ట్రాలలో నువ్వింత కాలం ఎన్నికల ప్రచారం నిర్వహించావు. కాబట్టే నువ్వు ఎక్కడ అడుగు పెడితే అక్కడ కాంగ్రెస్ మటాష్ అనే పేరొచ్చింది. ఇప్పుడు కర్ణాటకలో కాంగ్రెస్ గెలవబోతుంది. నువ్వు ప్రచారం చేసినా చేయకపోయినా అక్కడ గెలిచేది కాంగ్రెస్సే. అది మన గొప్పతనం కాదు, అక్కడ మిగతా పార్టీల దౌర్భాగ్యం. కాబట్టే కర్ణాటక ప్రచారానికి బయలుదేరు. అక్కడ విజయం నీ ఖాతాలో చేరుతుంది అని చెప్పింది. ఆ సమయంలో రాహుల్‌కు తన తల్లి అర్జునుడికి గీతోపదేశం చేసిన శ్రీకృష్ణపరమాత్ముడి సోదరిలా కనిపించింది. ఇక మారు మాట్లాడకుండా రాహుల్ కర్ణాటక ఎన్నికల ప్రచారానికి బయలుదేరాడు.

★★★★★

అది పార్లమెంట్ భవనం. స్పీకర్ మీరాకుమార్ తన అధ్యక్ష స్థానంలో కూర్చున్నారు. పార్లమెంట్ సభ్యులు ఒక్కొక్కరు వస్తున్నారు. వారంతా కూడా కార్లు దిగుతూ తమ డ్రైవర్లతో... ఇంజన్‌లను ఆన్‌లోనే వుంచండి... ఎలాగూ పది నిముషాలలో సభ వాయిదా పడుద్ది... నేరుగా మళ్లీ ఇంటికేపోవాలి అని చెప్పి లోపలకు వస్తున్నారు. అందరూ వచ్చాక సభ మొదలైంది. ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ లేచి... ఇంత అవినీతికర ప్రభుత్వం దేశ చరిత్రలోనే లేదు. 2జి స్కాం, బొగ్గు స్కాం వంటి వాటితో ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది. బొగ్గుస్కాంపై సిబిఐ తయారు చేసిన నివేదికను మార్చిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అశ్వినీకుమార్ రాజీనామా చేయాలి. అలాగే రైల్వేశాఖలో ఉన్నత ఉద్యోగానికి గాను ఒకరి నుండి కేంద్ర రైల్వేమంత్రి పవన్‌కుమార్ బన్సల్ మేనల్లుడు కోట్ల రూపాయల లంచం తీసుకున్నారు. దీనికి నైతిక బాధ్యత వహించి రైల్వేమంత్రి రాజీనామా చేయాలి. ఇంతటి అవినీతికర ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్నందుకు నైతిక బాధ్యతగా ప్రధానమంత్రి పదవికి మన్మోహన్‌సింగ్ కూడా రాజీనామా చేయాలి. ఈ ప్రభుత్వంలో రక్షణశాఖ మంత్రి ఆంటోనీ తప్పితే ఇక మంచోళ్లెవరూ లేరు అని చెప్పి కూర్చుంది. సుష్మా కూర్చోగానే సోనియాగాంధీ రివ్వున లేచింది... ఎందుకు చేయాలి రాజీనామాలు... ఎవరి కోసం చేయాలి రాజీనామాలు. ప్రధానమంత్రి చేయరు... రైల్వే మంత్రి, న్యాయశాఖ మంత్రులు కూడా రాజీనామాలు చేయరు. అంతగా అవసరమైతే మీరన్న రక్షణశాఖ మంత్రి ఎ.కె.ఆంటోని చేత రాజీనామా చేయిస్తా... ఆయన వున్నా ఒకటే, లేకున్నా ఒకటే! ప్రతిదానికీ తలకాయ నొప్పిలా తయారవుతున్నాడు అని కోపంగా కూసింది. ఆ మాటకు ప్రతిపక్ష సభ్యులతో పాటూ ఆంటోనీ కూడా నోరెళ్లబెట్టాడు. ఆ తర్వాత సభ్యులు సంప్రదాయబద్ధంగా గొడవ చేయడంతో స్పీకర్ కూడా ముందుగా నిర్ణయించుకున్న ప్రకారమే సభను వాయిదా వేసి ఇంటికి వెళ్లిపోయింది. కొందరు ఎంపీలు మార్నింగ్‌షోకు ముందుగానే టిక్కెట్లు తెప్పుకుని వుండడంతో నేరుగా సినిమా హాళ్లకు వెళ్లిపోయారు.

★★★★★

అది ఏఐసిసి కార్యాలయం. సోనియా, రాహుల్‌లు అప్పుడే వచ్చారు. మంత్రులు, ఎంపీలంతా వారిని చుట్టుముట్టి... మేడమ్, కర్ణాటకలో ఫలితాలు చూసారా... మనం పూర్తి మెజార్టీ సాధించి అధికారంలోకి వచ్చాం... ఇదంతా కూడా రాహుల్‌బాబు వల్లే. ఆయన ప్రచారానికి వచ్చాకనే అక్కడ పరిస్థితులు మనకు అనుకూలంగా మారాయి. అందుకే రేపు ప్రధాని అభ్యర్థిగా కూడా రాహుల్‌బాబునే ప్రకటించండి మేడమ్... అని ప్రార్థించసాగారు. వారి పొగడ్తలు విని సోనియా తన కొడుకు వైపు గర్వంగా చూసి వేదికనెక్కింది. అక్కడ స్టేజీమీద "బెస్ట్ పెర్ఫార్మెన్స్ చూపిన మినిస్టర్స్‌కు అవార్డ్ ప్రదానం" అని వ్రాసివున్న బ్యానర్ వుంది. అహ్మద్‌పటేల్ ఈ అవార్డ్‌కు ఎంపికైన వారి లిస్టు చదవసాగాడు. మొదట కేంద్ర న్యాయశాఖ మంత్రి అశ్విన్‌కుమార్, ఆ తర్వాత కేంద్ర రైల్వేమంత్రి పవన్‌కుమార్ బన్సాల్, ఆపైన మాజీ మంత్రులు రాజా, కనిమొళి, చిదంబరం, పనబాక లక్ష్మి, మనీష్‌తివారీ, కపిల్‌సిబల్, అంబికా సోనీ, కుమారి షెల్జా, మునియప్ప... ఇలా అందరూ మంత్రులకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులిచ్చారు ఒక్క ఆంటోనికి తప్ప. చివరగా అత్యుత్తమ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌కు అందజేశారు. అప్పటిదాకా... నేను రక్షణశాఖ మంత్రిని కాబట్టి నాకు చివర్లో ఇవ్వబోతారేమో అవార్డు అనే ఆశతో ఆంటోని కూర్చుని వున్నాడు. కాని తనకు ఇవ్వకుండానే ప్రధానికి ఇవ్వడంతో ఆయన ఆశలు నీరుగారిపోయాయి. ప్రధానికి అవార్డు ఇచ్చాక సోనియా జనగణమన పాడించి ఇక్కడితో కార్యక్రమం ముగిసిందని ప్రకటించింది. అప్పటిదాకా ఓపిక పట్టిన ఆంటోని ఇక తట్టుకోలేక... మేడమ్, అవార్డుల జాబితాలో నా పేరు మిస్సయ్యినట్లుంది. నన్ను పిలవడం మరచిపోయారని అడిగాడు. అప్పుడు సోనియా తోక తొక్కిన తాచుపాములా లేచింది. నీ పేరు మిస్ కాలేదు... మేమే మిస్ చేసాం. ఏం చించావని నీకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డునివ్వాలి. ఏం ఘనకార్యం చేసావని నిన్ను గుర్తించాలి. నీకంటే ఎంతోమంది జూనియర్లు మంత్రులుగా వున్నారు. వాళ్లంతా ఎంతెంత టాలెంట్ చూపించారో చూస్తున్నావు కదా. రాజా, కనిమొళి ఫస్ట్‌టైం మంత్రులయ్యారు. పవన్‌కుమార్ బన్సాల్, అశ్విన్‌కుమార్‌లు నీకంటే జూనియర్లు. కుంభకోణాలు చేయడంలో అయితేనేం, అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో అయితేనేం, చేసిన తప్పును సమర్థించుకోవడంలో అయితేనేం... కాంగ్రెస్ మార్కు రాజకీయాన్ని తూ.చ. తప్పకుండా పాటిస్తున్నారు. అంతెందుకు... మన్మోహన్‌సింగ్‌ను చూడు... ప్రధాని కాకముందు ఎలా వుండేవాడు... చిన్న మాటన్నా ఏడ్చేటంత సెన్సిటివ్‌గా వుండేవాడు. ఇంత నిజాయితీపరుడు భూమ్మీదే కాదు, చంద్రుడు, అంగారకుడు, కుజుడు, బుధుడు, శనిగ్రహాల్లో కూడా వుండడేమోననిపించేది. అలాంటి మనిషి ఎలా మారాడో చూస్తున్నావు కదా... ఒక అవినీతి సైన్యమనే బెటాలియన్‌కు ఆయన కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అవినీతి ఆరోపణలు చేస్తున్నా తన మంత్రులను ఆయన ధైర్యంగా కాపాడుతున్నాడు. ఆయనకు లేని నీతి, నిజాయితీలు నీకు అవసరమా? ఇంతకుముందు పార్టీలో ప్రణబ్‌ముఖర్జీ, నువ్వు వుండేవాళ్లు. నీతి, నిజాయితీ అనే టాపిక్ వచ్చినప్పుడల్లా మీ ఇద్దరినే గుర్తుగా చూపించేవాళ్లు. ఎలాగో ఆ ప్రణబ్‌ను రాష్ట్రపతిగా పంపించి ఒక భారం దించుకున్నాం. నిన్ను కూడా ఏ రాష్ట్రానికన్నా గవర్నర్‌గా పంపిస్తే పీడ వదిలిపోతుంది... మిగతా కేబినెట్ అంతా యూనిఫాంలాగా వుంటుంది. ఛీ... ఛీ... నీకు మంత్రిపదవి ఇచ్చినందుకు నన్ను నేనసుకోవాలి. ఒక్క కుంభకోణం లేదు, ఒక్క అవినీతి ఆరోపణ లేదు... అధికారాన్ని ఎలా వాడుకోవాలో చేతకాదు. నీలాంటి వాళ్లు కాంగ్రెస్‌పార్టీకి అవసరమా? అని అంటూ సోనియా ఆయనకే ప్రశ్నను వదిలేసి కోపంగా వెళ్లిపోయింది. సోనియా మాటలతో ఆంటోనికి నోట మాట రాలేదు... కళ్ల వెంట నీళ్లు తప్పితే!

## భక్తిభావంతో మంచి సమాజం



ఆధ్యాత్మిక చింతన, నైతిక ప్రవర్తన మనిషిలో కలిగినప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని నెల్లూరులోని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ప్రతినిధి డాక్టర్ సుఖదేవస్వామి చెప్పారు. సోమవారం ఇస్కాన్ మందిరంలో విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఇక్కడ చిన్నారులు ఆడిపాడారు. భక్తి తన్మయంతో భజనలు చేసారు. భగవద్గీత పారాయణంతో ఆనంద పరవశం చెందారు. ఈ సందర్భంగా సుఖదేవస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆధ్యాత్మిక భావాలను పెంచుకుని సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. చిన్నతనం నుండే విద్యార్థుల చేత భగవన్నామస్మరణ చేయిస్తూ వారిని ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూజలు, భజనలు నిర్వహించి విద్యార్థులకు ప్రసాదాలు పంపిణీ చేసారు.

## 13న పరశురామ జయంతి

నెల్లూరు బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 13వతేదీ సోమవారం సాయంత్రం 6గంటలకు ట్రంకురోడ్డులోని శ్రీ తిప్పరాజు వెంకట సుబ్బయ్య కళ్యాణ్‌సదన్‌లో జరుగు పరశురామ జయంతి సభకు ముఖ్యఅతిథిగా అనంతపురం వాస్తవ్యులు శిక్షాశిరోమణిశాస్త్రి పాల్గొని శ్రీ దుర్భాక వాసుదేవశాస్త్రి "వైదికధర్మ నిబద్ధత" అంశంపై ఉపన్యసిస్తారు. కావున నెల్లూరు నగరంలోని అన్నివర్గాల ప్రజలు పై కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు బ్రాహ్మణ మహాసభ కార్యవర్గం ఒక ప్రకటన ద్వారా తెలిపింది.

## వైభవంగా శ్రీమద్భాగవత హరికథా సప్తాహం




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాంస్కృతికశాఖ నెల్లూరు ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ఆధ్వర్యంలో నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన శ్రీమద్భాగవత హరికథా సప్తాహం మంగళవారంతో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమాల్లో నగర ప్రముఖులు పాల్గొన్నారు. నాదచింతామణి ప్రముఖ భాగవతార్ చిర్రా బ్రహ్మానందరెడ్డిచే నిర్వహించిన హరికథలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు విద్యార్థినులుచే సంగీత కీర్తనలు, భరతనాట్యం, కూచిపూడి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజైన మంగళవారం జరిగిన కార్యక్రమంలో చిర్రా బ్రహ్మానందరెడ్డి భాగవతార్ రుక్మిణీ కల్యాణ ఘట్టాన్ని హరికథా గానంచేసి అందరిని ఆకట్టుకున్నారు. శ్రీ గురుకృప కళాక్షేత్రం అధినేత్రి సురభిగాయత్రి శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కూచిపూడి నాట్యంలో పేరుగాంచిన యువ నాట్యాచార్యుడు డా।। అజయ్‌కుమార్ మహిళా వేషధారణలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించాడు. జక్కుల పురంధ్రి, భామా కలాపం నృత్యాలు అద్యంతం రంజింపజేసాయి. అనంతరం అజయ్‌కుమార్‌ను సంగీత నృత్య పాఠశాల ఆధ్వర్యంలో సత్కరించారు. ప్రిన్సిపల్ సి.మునికుమార్ మాట్లాడుతూ హరికథా సప్తానికి విశేషస్పందన వచ్చిందన్నారు. ప్రముఖులను, సాహితీవేత్తలను, కళాకారులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహస్రసభాసింహం బివి.నరసింహం ప్రముఖ సంగీత విద్వాంసులు డివి.సురేష్‌రావు, అధ్యాపకులు కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



### మేషం

క్రొత్త కాంట్రాక్టులు ఏజెన్సీలు దొరికే అవకాశం ఉంటుంది. ఉద్యోగార్థులకు ఆశించిన అవకాశాలుండవు. కోర్టుకేసులలో అనుకూలత స్టాక్‌మార్కెట్ రంగాలలో లాభాలుంటాయి. ఉద్యోగులకు, అధికారులకు వత్తిడి పనిభారం పెరుగుతుంది. ఇతరుల సలహాకంటే సొంత నిర్ణయాలు చేయడం మంచిది. పిల్లల వివాహ ప్రయత్నాలలో అనుకూలత, విద్యాప్రగతి బాగుంటుంది.

అశ్విని, భరణి, కృతిక 1 పాదము

### వృషభం

శ్వాసకోశ రుగ్మతలుండగలవు. అవసరాలకు కొంత ఋణం చేయడంగాని, దాచుకొన్నది ఖర్చు పెట్టడంగాని జరుగుతుంది. ఉద్యోగులకు మంచి పనితీరు, అధికారులతో సఖ్యత ఉంటాయి. కొందరు మిత్ర బంధువర్గంతో విభేదాలు ఏర్పడవచ్చును. తలపెట్టిన పనులు మార్పులు చేర్పులతో సాగుతాయి. అనుకోని ప్రయాణాలు, ఆత్మీయులను కలుసుకొనడం జరుగుతుంది.

కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

### మిథునం

ఇంట శుభకార్యాలు నిర్ణయంకాగలవు. దూర ప్రయాణాలు నిర్ణయంకాగలవు. స్థలాలు, యంత్ర సామాగ్రి వంటివి కొనే అవకాశాలున్నాయి. ఆదాయం పెరుగుతుంది. సోదరుల కుటుంబానికి అభివృద్ధి మేలు జరుగుతుంది. బంధుమిత్రుల రాకపోకలుంటాయి. ఉద్యోగులు సమర్థతను చూపి అధికారుల మెప్పుపొందుతారు. రావలసిన బాకీలు కొంత లభిస్తాయి.

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ధ, పునర్వసు 1, 2, 3పాదాలు

### కర్కాటకం

ఉద్యోగులకు అధికారుల వద్ద చనువు, సమర్థతను ప్రదర్శించే అవకాశం లభిస్తుంది. దైవతీర్థ క్షేత్రాల సందర్శన ఉంటుంది. ఉద్యోగప్రయత్నాలు చేసేవారికి ఇంటర్వ్యూ అవకాశాలుంటాయి. రావలసిన బాకీల కొరకు గట్టి ప్రయత్నాలు చేస్తే కొంత మేరకు లభ్యం కాగలవు. అనుకున్న పనులు సక్రమంగా జరగడమేగాక, కుటుంబసభ్యుల సహకారం బాగుంటుంది.

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

### సింహం

కోర్టు వ్యవహారాలలో అనుకూలత, కొంత వరకు బాకీ వసూళ్ళు జరుగుతాయి. వృత్తిపరంగా, వ్యాపారపరంగా అభివృద్ధి ఉంటుంది. బిడ్డల విద్యా వివాహ విషయాలలో కొద్ది ఆందోళన ఉంటుంది. వారాంతంలో అనారోగ్య సమస్యలుంటాయి. ఆదాయం పెరిగినా అనుకోని అదనపు ఖర్చుల వత్తిడి ఉంటుంది. ఉద్యోగులకు పై అధికారుల సహకారం, ఇతరుల పనులకు సహాయపడతారు.

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

### కన్య

శ్రమ, ఆలోచనల వల్ల ఆరోగ్యం సరిగా ఉండదు. బంధువర్గం మీ ప్రయత్నాలకు అడ్డు తగలగలరు. పనులు చేపట్టేటప్పుడు ఆందోళన ఎక్కువగా ఉంటుంది. షేర్లు, స్టాక్ మార్కెట్ రంగాలలో కొద్దిపాటి లాభాలుంటాయి. ప్రభుత్వపరంగా అనుమతులలో ఆలస్యం జరగవచ్చు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. ఉద్యోగులకు పనిభారం, అధికారుల వత్తిడి పెరుగగలదు.

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 10.5.2013 నుండి
తేది. 16.5.2013 వరకు

ఈవారము మేషరాశిలో కేతు బుధ రవి కుజులు, 14తేది నుండి వృషభరాశిలో రవి, వృషభరాశిలో గురు శుక్రులు, తులలో శని రాహువులు, మేష వృషభ మిథున కర్కాటకములందు చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము :

తేది 11 శనివారం కర్తరి ప్రారంభము.
తేది 12 ఆదివారం అక్షతదియ
పరశురామ జయంతి.
సింహాచలంలో చందనోత్సవము.
తేది 15 జగద్గురు ఆదిశంకర జయంతి.

### వైశాఖమాస శుక్లపక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 10 | శుక్ర | పాడ్యమి | పూర్తిగా |
| తేది. 11 | శని | పాడ్యమి | ఉ॥ గం.6.42ని॥ |
| తేది. 12 | ఆది | విదియ | ఉ॥ గం.8.00ని॥ |
| తేది. 13 | సోమ | తదియ | ఉ॥ గం.9.56ని॥ |
| తేది. 14 | మంగళ | చతుర్థి | ప॥ గం. 11.52ని॥ |
| తేది. 15 | బుధ | పంచమి | ప॥గం.1.55ని॥ |
| తేది. 16 | గురు | షష్ఠి | ప॥గం. 3.55ని॥ |

### తుల

నిరుద్యోగులకు అవకాశాలు దొరకగలవు. ఉద్యోగులకు శ్రమ, వత్తిడి పెరుగుతుంది. శుభకార్యప్రయత్నాలలో అనుకూలత, దూరప్రయాణాలు నిర్ణయం కావడం జరుగుతుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడాలి. అనుకున్న పనులు జరగాలని ఎంత కృషి చేసినా ఏదో విధంగా ఆటంకాలుంటాయి. వ్యాపారపరంగా అంది నట్లే అవకాశాలుండి మరలా వెనకబడతాయి.

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

### వృశ్చికం

బిడ్డలకు మంచి విద్యావకాశాలు దొరకడం, వివాహ ప్రయత్నాలలో ఆలస్యం ఉంటుంది. పెట్టుబడుల విషయంలో జాగ్రత్త వహించి సలహాలు పొందండి. కుటుంబ ఆత్మీయులకు అనారోగ్య బాధలుంటాయి. ఆర్థికముగా బాగుండి, ఆదాయము పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుంటుంది. పెట్టుబడి అవకాశాలు దొరుకుతాయి. మీకు కూడా కండర నరముల బాధలుంటాయి.

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

### ధనుస్సు

ఉద్యోగ నిర్వహణలో సమర్థత, అధికారుల అండదండలుంటాయి. ఉద్యోగ ప్రయత్నాలలో ఇంటర్వ్యూ అవకాశాలు దొరుకుతాయి. రావలసిన డబ్బు కొంత లభించడంతో కుదుటబడతారు. చేసే పనులందు టెన్షన్ పెరుగుట, పనులు సరిగా జరగక ఆటంకాలుండటం ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో మంచి అభివృద్ధి ఆదాయం ఉంటుంది. కుటుంబసభ్యులతో సామరస్యం బాగుంటుంది.

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

### మకరం

కొంత బాకీలు తీర్చడం జరుగుతుంది. ఉద్యోగులకు సహచరులు, అధికారుల అనుకూలత బాగుంటుంది. ఇతరుల పనుల మీద ప్రయాణాలుంటాయి. వృత్తిపరంగా మంచి అభివృద్ధి ఉంటుంది. వ్యాపారాలలో పోటీవల్ల అవకాశాలు చేజారవచ్చును, కాని ఆదాయము సంతృప్తికరం. కొంత డబ్బుగాని వస్తువుగాని పోగొట్టుకొనకుండా జాగ్రత్త అవసరం. లావాదేవీలలో జాగ్రత్త అవసరం.

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

### కుంభం

పెట్టుబడి రంగాలలో లాభాలు, శుభకార్యములు నిర్ణయం కావడం ఉంటుంది. ఆత్మీయులకు మిత్రులకు సహాయపడతారు. చేపట్టిన పనులకు ఆటంకాలు జరగడం, ఎదుటి వారిపై విసుగు కోపం చూపడం ఉంటుంది. ఆర్థికపరమైన సమస్యలు, కోర్టు వ్యవహారాలు సర్దుబాటు కాగలవు. అనుకోని ప్రయాణాలుంటాయి. ఉద్యోగుల పనితనానికి గుర్తింపు అధికారులతో సఖ్యత ఉంటుంది.

ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

### మీనం

వృత్తి ఉద్యోగపరంగా కొన్ని నిర్ణయాలు తీసుకొంటారు. ఉద్యోగార్థులకు అవకాశాలు లభిస్తాయి. రావలసిన బాకీలు కొంత మేరకు పొందుతారు. ఆదాయానికి తగ్గట్లు ఖర్చులు కూడా ఉంటాయి. ఉద్యోగులు అధికారులకు రాజకీయ వత్తిడి, ప్రలోభములుంటాయి. స్థిరాస్తులు కొనడంలో పెట్టుబడుల విషయంలో ఆలోచన అవసరం. విద్యపై దృష్టిపెట్టి శ్రమిస్తారు.

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

## ఏ.సి. స్టేడియంలో బాడ్మింటన్ క్యాంప్



బ్యాడ్మింటన్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఏజేసీ పెంచలరెడ్డి

నెల్లూరు ఏ.సి.స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ పర్యవేక్షణలో జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్‌ను ఈ నెల 6వ తేదీన అదనపు జాయింట్ కలెక్టర్ సి. హెచ్. పెంచలరెడ్డి ప్రారం భించారు. బ్యాడ్మింటన్ మంచి ఆట అని తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ఆటవైపు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పెంచలరెడ్డి చెప్పారు. వర్ధమాన క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెబుతూ, ఈ క్యాంప్‌ను ఏర్పాటుచేసిన జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ యతిరాజ్, అసోసియేషన్ కార్యదర్శి యం.ద్వారకానాథ్, ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్‌రావు, పి.శ్రీనివాసులు, కోశాధికారి కె.వెంకటప్రసన్నరెడ్డి, ఇ.ప్రతాప్, జి.వేణులు పాల్గొన్నారు.

## విశ్వసాయి.. ఆరంభంలోనే అదిరింది!



మురళీకృష్ణ



మౌనిక



సాయి జయధర్



ఆర్‌వివిఎన్ మౌనిక

తొలి ఏడాదిలోనే జేఇఇ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ప్రతిభా పాటవాలు చూపించారని నెల్లూరులోని విశ్వసాయి జూనియర్ కాలేజీ ఛైర్మెన్ డా॥ ఎన్.సత్యనారాయణ, వైస్‌ఛైర్మెన్ జి.కృష్ణమోహన్‌లు తెలిపారు. మంగళవారం మాగుంట లే అవుట్‌లోని కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం విడుదలైన జేఇఇ మెయిన్స్‌లో తమ విద్యార్థులు ఎక్కువశాతం మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. ఆర్.మురళీకృష్ణ, కె.వి.మౌనిక, ఏ.వి. సాయి జయధర్, ఆర్‌వివిఎన్ మౌనిక, ఎం.వి.భవితయాదవ్, వై.ప్రత్యూష, ఎం.సునీల్, కె.కీర్తిశ్రీ, కె.జాగృతి, కె.బి.ప్రణయులు అత్యుత్తమ ప్రతిభ చూపి అర్హత సాధించారన్నారు. తమ విద్యాసంస్థ ప్రారంభంలోనే పదిమంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ జేఇఇకి అర్హత సాధించడం తమకెంతో గర్వకారణంగా వుందన్నారు. అతితక్కువ మంది విద్యార్థులతో, నెల్లూరులో ఒకే ఒక బ్రాంచ్‌తో ఈ ఫలితాలను సాధించామని వారు వెల్లడించారు.

## మద్యం దుకాణాలపై పోలీసుల దాడులు

నెల్లూరు నగరంలో పలు మద్యం దుకాణాలపై మంగళవారం రాత్రి పోలీసులు దాడులు చేసారు. నెల్లూరు నగర డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వసంతోపు సెంటర్, లేక్‌వ్యూకాలనీ, పద్మావతి సెంటర్, ఏసీ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, శెట్టిగుంటరోడ్డు, ములుమూడి బస్టాండ్ సెంటర్ బోసుబొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లోని మద్యం షాపులపై ఆకస్మికంగా దాడులు చేసారు. మద్యం షాపుల్లో, షాపుల బయట, కూల్‌డ్రింక్ షాపుల వద్ద మద్యం సేవిస్తున్న దాదాపు వందమంది మందుబాబులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. నెల్లూరు 1, 2, 3, 5, 6వ నగర సిఐలు మద్ది శ్రీనివాసరావు, ఎన్.కోటారెడ్డి, కె.వి.రత్నం, ఎస్.వి.రాజశేఖరరెడ్డి, మంగారావు తదితరులు పాల్గొన్నారు.


## పెళ్ళి సంబంధాలు

### వధువు కావలెను

1. 1977 జూన్ నెల 18వ తేది జననం. ఎత్తు 5'6". చదువు,బి.టెక్.(మెటలర్జి) హైదరాబాద్.యం.టెక్(యు.యస్.ఎ). ఉద్యోగం సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్-హైదరాబాదు. జీతం నెలకు రు50,000/- ఆస్తివాటా 10 కోట్లు. మధ్య తరగతి రెడ్డి ఉద్యోగ కుటుంబం. స్వస్థలం సూళ్లూరు పేట మండలం
2. 1984 మే నెల 22వ తేది జననం. ప్రకాశం జిల్లా ఎత్తు 5'10". చదువు.బి.టెక్(అన్నాయూనివర్శిటీ)యం.యస్(శాండిగో) ఉద్యోగం ఆపిల్ సర్వీస్ టెక్నీషియన్ ఆపరేషనల్ డైరెక్టర్,(కంప్యూటర్స్) ఉద్యోగం అమెరికా.జీతం నెలకు 6,000 డాలర్లు. ఆస్తివిలువ 12 కోట్లు, తండ్రి ఉద్యోగం వి.ఏ.ఓ. ప్రకాశం జిల్లా ఉన్నతమైన రెడ్డి కుటుంబం.
3. 1984 నవంబరు 24 జననం. కర్నూలు. ఎత్తు 5'11'. చదువు బి.యస్(అమెరికా). వృత్తి వ్యాపారం. ఆస్తి విలువ 50కోట్లు. ఉన్నతమైన రెడ్డి కుటుంబం. తండ్రి డాక్టరు. స్వస్థలం కర్నూలు. ప్రస్తుత నివాసం హైదరాబాదు.
4. 1987 జూన్ 12 జననం. బుచ్చిరెడ్డిపాళెం(నెల్లూరు జిల్లా). ఎత్తు 5'8". చదువు బి.ఇ, వి.బి.యం(బ్రిటన్). ఆస్తి విలువ 7కోట్లు. వృత్తి కాంట్రాక్టులు. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం. ప్రస్తుతనివాసం హైదరాబాదు.
5. 1981 జనవరి 1వ తేది జననం. ఎత్తు 5'11".చదువు బి.టెక్(కంప్యూటర్స్)యం.యస్(టెక్సాస్)ఉద్యోగం, సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్(అమెరికా) జీతం. నెలకు 6,500 డాలర్లు ఆస్తివాటా 5కోట్లు. రెడ్డి కుటుంబం స్వస్థలం నెల్లూరు టౌన్.

### వరుడు కావలెను

6. 1978 డిసెంబరు 10 జననం. ఎత్తు 5'4 1/2". చదువు బి.యస్.సి. యంఏ(ఇంగ్లీషు). యం.ఏ(హోనర్సు). హైదరాబాద్. ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తి విలువ 1 1/2కోటి. స్వస్థలం నెల్లూరు జిల్లా.
7. 1986 మే జననం. ఎత్తు 5'6". చదువు యం.బి.బి.యస్(ఏ.జి), యం.డి(డెర్మటాలజి) హైదరాబాద్. ఆస్తి విలువ 3కోట్లు. స్వస్థలం తిరుపతి. ఉన్నతమైన రెడ్డి వ్యాపార కుటుంబం.
8. 1983 అక్టోబరు 10 జననం. ఎత్తు 5'4". చదువు బి.ఫార్మసీ (హైదరాబాద్)యం.యస్(అమెరికా) ఉద్యోగం.ఫార్మా కంపెని (అమెరికా) హెచ్.1 బి.వీసా తండ్రి ప్రభుత్వ ఉద్యోగి ఉన్నతమైన రెడ్డి కుటుంబం. ఆస్తి విలువ 1 కోటి పశ్చిమగోదావరి.
9. 1988 మార్చి నెల 28 తేది జననం.హైదరాబాద్ ఎత్తు 5'7". చదువు యం.బి.యస్.ఉన్నతమైన రెడ్డి ఉద్యోగ కుటుంబం. ఆస్తివాటా 1 కోటి.స్వస్థలం నెల్లూరు జిల్లా.
10. 1986 జనవరి 21వ తేది జననం. నెల్లూరు ఎత్తు 5'4".చదువు బి.టెక్. ఉద్యోగం అసిస్టెంట్ ప్రొఫెసర్ (నారాయణ).రెడ్డి వ్యవసాయ కుటుంబం. ఆస్తివాటా 10 లక్షలు, ప్రస్తుతనివాసం నెల్లూరు.

వివరాలకు: కొండూరు హరినారాయణరెడ్డి, 25-9-413. పోస్టల్‌కాలనీ, ఆంధ్రకేసరినగర్, నెల్లూరు - 4.
98480 34522
94406 39460.
పోస్ట్‌బాక్స్ నెం.4, C/o. లాయర్ జాతీయ తెలుగు వారపత్రిక, ప్లాట్ నెం. 1 & 2. మెయిన్‌రోడ్డు, మాగుంట లే-అవుట్, నెల్లూరు - 3.

PDF Compressor Free Version



# పిచ్చి... ముదురుతోంది!





## పెద్దలే కాదు మహిళలు, పిల్లలు కూడా ఐపిఎల్ ఉచ్చులో పడుతున్నారు...

నెల్లూరు నగరంలో ఓ షాపింగ్‌మాల్... వస్తువులు కొనేవాళ్లతో ఆ మాల్ రద్దీగా వుంది. ఎలక్ట్రానిక్ పరికరాల విభాగం వద్ద వున్న టీవీలలో ఆరోజుటి ఐపిఎల్ టి-20 మ్యాచ్ వస్తుంది. ఆఖరి ఓవర్ జరుగుతుంది. అక్కడ ఓ మహిళ టెన్షన్‌గా టీవీ చూస్తుంది. ఆమె తోటి వచ్చిన మహిళలు మాత్రం నార్మల్‌గా వున్నారు. ఆఖరి ఓవర్‌లో బ్యాటింగ్ చేస్తున్న జట్టు విజయానికి పదిపరుగులు కావాలి... మొదటి బంతికి పరుగురాలేదు. ఇక్కడ టీవీ చూస్తున్న మహిళలో టెన్షన్... రెండో బంతికి రెండు... ఈమెలో కొంచెం హుషారు... మూడో బంతికి సిక్సర్... ఈమెలో ఇంకొంచెం ఆనందం... నాలుగోబంతికి ఫోర్... ఇంకేముంది ఆ టీవీ చూస్తున్న మహిళ యాహూ... అంటూ ఆనందంతో కేకేసింది. ఆమె కేకకు అదిరిపడ్డ పక్కనున్న మహిళ... వాళ్లెవరో గెలిస్తే నువ్వెందుకే గోల చేయడం... వాళ్లేమన్నా మన నెల్లూరోళ్లా... మన ఆంధ్రా ఆటగాళ్లా? అని అడిగింది. దానికి ఆ మహిళ... ఏం లేదు నేను ఈ మ్యాచ్ మీద ఎదురింటావిడతో 5వేలు పందెం కట్టాను. ఈ జట్టు గెలిచింది కాబట్టి నాకు 5వేలు వచ్చాయని చెప్పింది. ఇది వాస్తవంగా జరిగింది. క్రికెట్ పందేల పిచ్చి ఎంత ముదిరింది, ఎక్కడిదాకా పాకిందనే దానికి ఇదో ఉదాహరణ.

ఆటలు, ఆడేవారికి ఎంత మజాగా వుంటాయో, చూసే వారికీ అంతే మజానిస్తాయి. జిల్లాల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతుంటే మన నెల్లూరు జిల్లా జట్టు గెలవాలనుకుంటాం. రాష్ట్రాల మధ్య జరుగుతుంటే ఆంధ్రా జట్టుకు మద్దతు తెలుపుతాం. దేశాల మధ్య జరుగుతుంటే... ఇంకేముంది కమాన్ ఇండియా అని అరుస్తుంటాం. క్రీడలు ప్రజలలో జాతీయభావాన్ని, మన అనే అభిప్రాయాన్ని తట్టి లేపుతుంటాయి. కాని ఐపిఎల్ మ్యాచ్‌లు మాత్రం అందుకు విరుద్ధంగా వుంటున్నాయి. ప్రజలను జూదరులుగా మార్చేస్తున్నాయి. అన్ని దేశాల ఆటగాళ్ల సమ్మిళితంగా ఆయా జట్టులున్నాయి. కాబట్టి ఇక్కడ ఫలానా జట్టే గెలవాలని ప్రేక్షకుడు కోరుకునే పరిస్థితి వుండదు. కేవలం జట్ల సామర్థ్యాలను బట్టి పందేలు కట్టడానికి మాత్రమే మ్యాచ్‌లు ఉపయోగపడుతున్నాయి. నెల్లూరులో డబ్బులకు కటకటలాడుతున్నారు. రియల్ ఎస్టేట్‌తో పాటు అన్నిరకాల వ్యాపారాలు నిరుత్సాహంగా వున్నాయి. అయినా కూడా జిల్లాలో ఐపిఎల్ పందేలు కోట్ల రూపాయలలో సాగుతున్నాయి. పెద్దోళ్ల దగ్గర నుండి కాలేజీవిద్యార్థుల వరకు ప్రతిరోజూ జరిగే మ్యాచ్‌లమీద పందేలు కాస్తున్నారు. ఈ పందేలు కట్టడానికి డబ్బుల కోసం కొందరు అక్రమాలకు సైతం పాల్పడుతున్నారు. ఐపిఎల్ మ్యాచ్‌లు ముగిసేసరికి మన జిల్లాలోనే చాలామంది ఆస్తులు అమ్ముకోవడం ఖాయం. ఇంకొంతమంది చిల్లరదొంగలు, క్రిమినల్స్‌గా మారడం జరగబోతుంది. ఐపిఎల్ మ్యాచ్‌లు ప్రతిఏటా ఇలాగే కొనసాగిస్తే వీటివల్ల చాలామంది బ్రతుకులు బజారునపడే పరిస్థితి వుంది.

# సివిల్స్‌లో సింహపురి పతాక

*యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్-2012 పరీక్షల్లో నెల్లూరుజిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. నెల్లూరుకు చెందిన వై.శ్రీకాంత్‌రెడ్డి 326వ ర్యాంకును, ఆత్మకూరుకు చెందిన వాసుపల్లి వివేకానందరెడ్డి 463వ ర్యాంకును నెల్లూరులో స్థిరపడిన విశాఖకు చెందిన దేవరపల్లి శ్రీనివాసకార్తీక్ 649వ ర్యాంకును, నెల్లూరురూరల్ గుడిపల్లిపాడుకు చెందిన ఎ.సునీల్ 844వ ర్యాంకును సాధించారు.*


వై.శ్రీకాంత్


వివేకానందరెడ్డి


శ్రీనివాస కార్తీక్


సునీల్

326వ ర్యాంకు సాధించిన వై.శ్రీకాంత్‌రెడ్డి నెల్లూరులో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న వై.జయరామసుబ్బారెడ్డి కుమారుడే! సూళ్లూరుపేటలో ప్రాథమికవిద్యను పూర్తి చేసాడు. టెన్త్ వరకు నెల్లూరులోని రత్నం స్కూల్‌లో, ఇంటర్ నారాయణ కళాశాలలో చదివాడు. కవరైపేటలోని ఆర్ఎంకె కళాశాలలో బిటెక్ పూర్తి చేసాడు. శ్రీకాంత్‌రెడ్డికి ర్యాంకును బట్టి ఐపిఎస్ లేదా ఐఆర్ఎస్ వచ్చే అవకాశముంది. ఐపిఎస్ ఆఫీసరై తన తండ్రికే పైఅధికారిగా రావాలని కోరుకుందాం.

463వ ర్యాంకు సాధించిన వాసిపల్లి వివేకానందరెడ్డిది ఆత్మకూరులోని 'పంటపీఠ. రిటైర్డ్ హెడ్‌మాస్టర్ వి.ప్రకాశ్‌రెడ్డి, మహిమలూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని సుజనమ్మలు తల్లిదండ్రులు. వివేకానందరెడ్డి పదో తరగతి వరకు ఆత్మకూరులో, ఇంటర్ నెల్లూరు రత్నంలో చదివాడు. అప్పట్లోనే ఇంటర్‌లో అనేక పరీక్షల్లో మొదటిస్థానంలో నిలిచి 'రత్నం' ప్రతిభాపురస్కారాలను అందుకోవడమే కాకుండా భవిష్యత్తులో తాను ఐఏఎస్ అధికారిని కావాలనుకుంటున్నానని పలు సందర్భాల్లో ప్రకటించాడు. ఇంటర్‌లో 978మార్కులతో రాష్ట్రస్థాయిలో 7వ స్థానాన్ని సాధించాడు. 2002లో రాజస్థాన్‌లోని బిట్స్‌పిలానీలో బిఇ(ఆనర్స్) పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌వైపు దృష్టి సారించాడు. మొదటి రెండు విడతల్లో విఫలమైనా 2011లో జరిగిన గ్రూ-2పరీక్షలలో ర్యాంకు సాధించి ట్రైనీ డిఎస్పీగా వున్నాడు. 2012లో యూపిఎస్‌సి వ్రాసి 463 ర్యాంకును పట్టేసాడు.

649 ర్యాంకు సాధించిన శ్రీనివాసకార్తీక్ తండ్రి డాక్టర్ డి.శివప్రసాద్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుడు. తల్లి ఇందిర గృహిణి. టెన్త్ వరకు పబ్లిక్ స్కూల్‌లో, ఇంటర్ వి.ఎస్.కృష్ణ కళాశాలలో, బిటెక్ గాయత్రి విద్యాపరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తి చేసారు. నాలుగేళ్ల నుండి ఢిల్లీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ 2009 నుండి సివిల్స్ పోరాటం చేస్తూ 2012లో విజయం సాధించారు.

అలాగే నెల్లూరురూరల్ మండలం గుడిపల్లిపాడుకు చెందిన అంచిపాక సునీల్ 844వ ర్యాంకును సాధించాడు. తండ్రి అంచిపాక మనోహర్ సిండికేట్‌బ్యాంకులో క్లర్క్. తల్లి ఆదిలక్ష్మి గృహిణి. సునీల్ 5వ తరగతి వరకు చిన్నచెరుకూరు పాఠశాలలో, చిల్లకూరులోని గురుకుల పాఠశాలలో 6 నుండి ఇంటర్ వరకు చదివాడు. చిత్తూరుజిల్లా రంగంపేటలోని శ్రీ విద్యానికేతన్‌లో బిటెక్, అస్సాం రాజధాని గౌహతిలో ఎంటెక్ పూర్తి చేసారు. 2010లో అమెరికాలోని కాలిఫోర్నియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగ జీవితం మొదలుపెట్టి, స్వదేశంలో సివిల్స్‌పై కూడా దృష్టి సారించారు. రెండో ప్రయత్నంలో ర్యాంకు సాధించారు.

సింహపురి సివిల్స్ విజేతలందరికీ 'లాయర్' అభినందనలు.

# ఆటా పాట... మేధస్సుకు బాట


విద్యార్థులకు సూచనలిస్తున్న సనత్‌రెడ్డి

ఆట, పాటలు పిల్లల్లో జ్ఞాపకశక్తి మెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయని యోగా నిపుణులు, రోటరీక్లబ్ మాజీఅధ్యక్షులు సనత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని అపోలో ఆసుపత్రి ప్రాంతంలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చిన్నారులకు జ్ఞాపకశక్తిని పెంచే అంశంపై శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సనత్ కుమార్‌రెడ్డి జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి పలు మార్గాలను సూచించారు. వంద పదాలను త్వరగా ఎలా గుర్తు పెట్టుకోవచ్చో వివరించారు. పెగ్‌సిస్టమ్ ద్వారా వంద పేజీలున్న పుస్తకంలో ఏ పేజీలో ఏముందో గుర్తుపెట్టుకునే ఐడియాలను అందించారు. జనవిజ్ఞాన వేదిక నగర కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ ఈ వేసవిలో విజ్ఞానంతో పాటు పిల్లలకు వినోదాన్ని అందించేందుకు బాలోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మనిషికి నీతి, విలువలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకున్నప్పుడే సమాజం బాగుపడుతుందని చెప్పారు.

ఈ సదస్సులో ఇంకా డాక్టర్ దత్తాత్రేయులు, ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, గోపీ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# కన్నెర్రజేస్తున్న కలెక్టర్



**పిల్లి గుడ్డిదైతే ఎలుక డిస్కోడాన్స్ చేస్తుందట... రౌతుమెత్తనైతే గుర్రం మూడుకాళ్ల మీద పరుగులు తీస్తుందట... అధికార వ్యవస్థల్లో కూడా అంతే! ఉన్నతాధికారులు మెత్తగా వుంటే క్రిందిస్థాయి అధికారులు వారిని ఆడిస్తుంటారు. వాళ్లు కఠినంగా వుంటే వీళ్ల ఆటలు సాగవు.**

వ్యవస్థల్లో ఒక వ్యక్తి పనిచేయడం ముఖ్యంకాదు. తన క్రిందవున్న వందమంది చేత పనిచేయించడం చాలా ప్రధానం. ఒక్కరయినా వందమందయినా మనిషి మనిషే! వందమంది చేయాల్సిన పని ఒకరు చేయలేరు. ఒకరు పనిచేస్తే అది గోరంత... అదే వందమంది చేస్తే ఆ పని కొండంత. జిల్లా కలెక్టర్ బి.శ్రీధర్ ఎప్పుడూ సౌమ్యంగా, ప్రశాంతంగా కనిపిస్తాడు. అదే సమయంలో పనిరాక్షసుడనే పేరుంది. ముఖ్యంగా ఆయా గ్రామాలను సందర్శించడంలోనూ అక్కడి సమస్యలను పరిష్కరించడంలోనూ, హరిజన, గిరిజన కాలనీలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకోవడంలోనూ ఆయన చూపిస్తున్న చొరవ ఎంతైనా అభినందనీయం. ఈమధ్యనే జిల్లా కలెక్టర్‌గా ఆయన రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. ఆయన బదిలీయై, గతంలో జె.సి.గా పనిచేసిన సౌరభ్‌గౌర్ ఇక్కడకు కలెక్టర్‌గా వస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. కాని జిల్లాలో ఆయన పనితీరును ఎవ్వరూ వేలెత్తి చూపలేదు. గత ఇద్దరు కలెక్టర్ల మాదిరిగా అవినీతి పోకడలు లేవు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో సమన్వయం వుంది. అభివృద్ధి పనుల విషయంలో పరస్పరం సహకరించుకుంటున్నారు. కాబట్టి ఇప్పట్లో ఆయన బదిలీ వూహాగానమే!

ఇప్పటిదాకా శ్రీధర్‌ను ఒకవైపే చూసిన అధికారులు మొన్నటి నుండి రెండోవైపు చూస్తున్నారు. ఈ జిల్లా కలెక్టర్‌గా ఆయన మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టగానే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు మూడినట్లయ్యింది. "చూడు ఒకవైపే చూడు... రెండో వైపు చూడాలనుకుంటే మాడిమసైపోతావ్" అని 'సింహా' సినిమాలో బాలకృష్ణ డైలాగ్ వుంది. ఇప్పుడు శ్రీధర్‌ను కూడా రెండోవైపు చూడాలనుకున్నవాళ్లు సస్పెండై ఇళ్లలో కూర్చుంటున్నారు.

ఇటీవల జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశానికి జడ్పీ డిప్యూటీ సిఇఓ జాలిరెడ్డి గైర్హాజరుకాగా ఆయన్ను వెంటనే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. అదే సమావేశానికి రాని దక్కిలి ప్రత్యేకాధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. గత నెల 29న పెంచలకోనకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, వట్టి వసంతకుమార్‌లు వచ్చారు. అక్కడకు కలెక్టర్ వచ్చిన గంటకు గాని రాపూరు ఎంపీడీఓ రాలేదు. కలెక్టర్‌కు మండింది. ఎంపీడీఓ సస్పెండ్ అయ్యాడు. అలాగే ఇంకో ముగ్గురి సస్పెండ్‌లు కూడా జరిగాయి.

కలెక్టరేట్‌లో ఉదయం 11గంటలకు గాని కుర్చీలలో అధికారులు కనిపించరు. కాని ఇటీవల ఒకరోజు కలెక్టర్ ఉదయం 9గంటలకే వచ్చి తన ఛాంబర్‌లో కూర్చున్నారు. ఇది తెలిసి సిబ్బంది ఆఘమేఘాల మీద వచ్చారు. కలెక్టర్ వారంలో రెండురోజులు ఇలాగే వచ్చేస్తే క్రింది స్థాయి సిబ్బంది ప్రతిరోజూ నిర్ణీత సమయానికి వచ్చే అవకాశముంది.

మొత్తానికి శ్రీధర్ తన రెండో కోణాన్ని చూపించడం ప్రారంభించాడు. ఎంతమంది సస్పెండ్ అవుతారో, ఎంతమంది మెమోలందుకుంటారో చూద్దాం!

# జేసీస్-లయన్స్ రక్తదాన శిబిరం



జేసీస్ ఇండియా - లయన్స్ సేవాప్రియ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నెల్లూరులోని స్టోన్‌హౌస్‌పేట మెయిన్‌రోడ్డు నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 49మంది దాతలు రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సేవాప్రియ అధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ, జేసీస్ అధ్యక్షులు తవ్వా శ్రీనివాసులు, కార్యదర్శి కె.వి. సురేష్‌బాబు, కోశాధికారి ఎం.సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ జి.వి.సురేష్‌కుమార్, జోన్ ఆఫీసర్స్ చింతాల మధుబాబు, జి.మధుసూదన్‌రావు, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ఎస్.వి.ఎల్.వరప్రసాద్, పి.ఓబులేశ్వరరావు, పేర్ల జనార్ధనరావు, చీదెళ్ల హరినారాయణలు పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# తిరుగుబాటు

(మొదటిపేజీ తరువాయి)

యం.వి.మైసూరారెడ్డిని పార్టీలో చేర్చుకున్నప్పుడే వై.యస్. అభిమానుల ఆత్మస్థైర్యం దెబ్బతింది. జగనేంటి... ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని చాలామంది ఆవేదన చెందారు. ఇక మొన్నటికి మొన్న విశాఖపట్టణంలో తెలుగుదేశం నుండి వచ్చిన దాడి వీరభద్రరావును చేర్చుకున్నారు. చంద్రబాబు అతనిని రెండుసార్లు ఎమ్మెల్సీని చేసాడు. అంతకుముందు అధికారంలో వున్నప్పుడు ఎంతో ప్రాధాన్యత కల్పించాడు. ఇంకోసారి ఎమ్మెల్సీ ఇవ్వలేదని అలిగి తెలుగుదేశం వదిలి వైకాపాలో చేరాడు. ఇలాంటి విశ్వసనీయత లేని నాయకులు పార్టీకి అవసరమా? అనేది వైకాపా అగ్రనేతలు ఆలోచించడం లేదు. ఇక్కడ దాడి చేరికతో పార్టీలో అంతర్గత విభేదాలు రేగాయి. మాజీమంత్రి కొణతాల రామకృష్ణ జగన్ పార్టీ పెట్టగానే వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. మొన్నటి వరకు కూడా ఆయన దాడికి వ్యతిరేకంగా పోరాడారు. అంతేకాదు నిన్నటి వరకు వైకాపా మీద 'దాడి' చేసిన విమర్శలను తిప్పికొడుతూ వచ్చింది కొణతాలే! మరి అలాంటి దాడిని పార్టీలో చేర్చుకుంటే కొణతాల వూరుకుంటాడా?

వైయస్ మంత్రి వర్గంలో ఐదుగురు మహిళా మంత్రులు ఆయనకు సొంత చెల్లెళ్ళ మాదిరిగా వుండేవాళ్లు. కాని వై.యస్. మరణించాక ఆ అన్న మీదున్న ప్రేమను చూపించింది కొండా సురేఖనే! జగన్ కోసం ఆమె మంత్రి పదవినే వదులుకుంది. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసింది. ఉపఎన్నికల్లో ఓడిపోయింది. ఇంత చేసింది కూడా వై.యస్. పట్ల తమ విశ్వాసాన్ని చాటుకోవడానికే! కాని పార్టీలో వారి త్యాగానికి సరైన గుర్తింపు లేదు. వారి అనుచరులనే పార్టీ నుండి సస్పెండ్ చేసారు. పార్టీ మీద కొండా దంపతులు కినుకు వహించారు. కొణతాల, కొండా దంపతులు తిరిగి కాంగ్రెస్‌లో చేరుతారనే సమాచారం వుంది. వైకాపాలోకి కొత్త నేతలు వచ్చేది ఎక్కువైతే పాతనేతలు తిరుగుప్రయాణం కట్టడం ఖాయం.

# కర్ణాటకం

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ, జేడీఎస్‌లు బలపడి కాంగ్రెస్ అధికారానికి గండి కొట్టగలిగాయి. 1999లో 132సీట్లతో కాంగ్రెస్ తిరుగులేని మెజార్టీతో అధికారాన్ని కైవసం చేసుకోగా 44సీట్లతో అప్పుడు బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. 2004లో బీజేపీ(79), కాంగ్రెస్ (65), జెడిఎస్(58) హంగ్ ఫలితాలొచ్చాయి. మూడుపార్టీలు కూడా ఒప్పందం ప్రకారం ప్రభుత్వాలు నడిపాయి. దీనిమీద విసుగొచ్చిన ప్రజలు 2008 ఎన్నికలలో 110సీట్లతో బీజేపీకి అధికారాన్ని అందించారు. కులబలంతో యడ్యూరప్ప ముఖ్యమంత్రి అయ్యారు. ఆ ఎన్నికలలో బీజేపీకి ఆర్థికంగా సహకరించిన గాలి సోదరులకు ప్రభుత్వంలో పెద్ద పీట వేసారు. మైనింగ్ మాఫియాగా పేరు బడ్డ గాలి సోదరులు కర్ణాటకలో తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరించారు. అసమ్మతి గ్రూపులు కట్టి ఒకటికి రెండుసార్లు యడ్యూరప్ప కుర్చీకి ఎసరుపెట్టారు. భూముల డీ–లిమిటేషన్ వ్యవహారంలో యడ్యూరప్ప సీఎం పదవి నుండి వైదొలిగాక ఆయన సూచించిన సదానందగౌడ సీఎం అయ్యారు. అయితే ఈయననూ ఎక్కువకాలం పదవిలో వుండనీయలేదు. ఈయనను దించి జగదీష్ షెట్టర్‌ను సీఎం చేసారు. ఈలోపు యడ్యూరప్ప సొంతంగా కెజెపి, బళ్లారిలో శ్రీరాములు బిఎస్ఆర్ కాంగ్రెస్‌లను స్థాపించారు.

ఐదేళ్లలో జరిగిన అవినీతి, గాలి మైనింగ్ మాఫియా, ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలు, యడ్యూరప్ప, శ్రీరాములు పార్టీలు చీల్చిన ఓట్లు వెరసి బీజేపీని ఓటమి పాల్జేసాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిందంటే బీజేపీ పుణ్యమేకాని రాహుల్ వల్లో, సోనియా వల్లో కాదు. కేంద్రంలో కాంగ్రెస్ వెలగబెడుతున్న నిర్వాకం చూస్తూ కూడా కన్నడ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారంటే ఇక్కడ బీజేపీ నిర్వాకం ఇంకే స్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చు.

# టీయస్సార్

(మొదటిపేజీ తరువాయి)

పురంధేశ్వరికి ఆ సీటును త్యాగం చేసారు. పార్టీ పరువు కోసం మొన్నటి ఉపఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ నుండి పోటీ చేసారు. పార్టీ కోసం ఇంత చేస్తున్నా పార్టీ వైపు నుండి టీయస్ఆర్‌కు తగిన మద్దతు లభించడం లేదనే ప్రచారం జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో విశాఖ లోక్‌సభ సీటును టీయస్సార్‌కే ఇవ్వాలని అక్కడి ప్రజల ఆకాంక్ష. కాని కాంగ్రెస్ అధిష్టానం నుండి ప్రజల ఆకాంక్షను మన్నించే సంకేతాలు రావడంలేదు. అందుకే అభిమానులు వైకాపాలో చేరయినా విశాఖ లోక్‌సభకు పోటీ చేయాలని టీయస్సార్‌పై ఒత్తిడి తెస్తున్నారు. దివంగత నేత వై.యస్.తో టీయస్సార్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. వై.యస్. అంటే అభిమానముంది. ఈ దృష్ట్యా టీయస్సార్ వైయస్సార్ కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీలేదు!

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
- సరికొత్త ప్రపంచస్థాయి మోడల్స్
- ఇంపోర్టెడ్ & ఇండియా ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.



# గూడూరు డివిజన్ వార్తలు

## ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని రాణిపేట సొసైటీ, వరదానగర్ ప్రాంతాల్లో ఇటీవల నిర్వహించిన 'ఇందిరమ్మ కలలు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక సంఘం ద్వారా కాలనీల్లో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, తదితర వసతులను కల్పించనున్నట్లు తెలిపారు. రూ.10లక్షలతో సమాజవికాస భవనం, 5లక్షలతో అంగన్‌వాడీ కేంద్రాన్ని, ఆయా ప్రాంతాల్లో ఐదు బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా మురుగుకాలువలు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులకు లక్ష రూపాయలు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుశీలమ్మ, డి.ఇ.సీతారామారావు, ఎ.ఇ. శ్రీనివాసులు, తెలుగుదేశంపార్టీ నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, ఆర్‌ఐ శ్రీనివాసులు, వీఆర్వో అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవాసంఘం భవనానికి...

## యరగుడిపాటి చేయూత



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు వై.రామారావు

గూడూరు పట్టణంలోని సనత్‌నగర్ ప్రాంతంలో గూడూరు బ్రాహ్మణ సేవాసంఘం భవన నిర్మాణానికి ఇటీవల భూమి పూజ నిర్వహించారు. పైకార్యక్రమానికి ఆసంఘ అధ్యక్షుడు యరగుడిపాటి చలపతిరావు అధ్యక్షత వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు యరగుడిపాటి రామారావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, గూడూరు బ్రాహ్మణసేవాసంఘం అధ్యక్షుడు వై.చలపతిరావు మాట్లాడుతూ భవన నిర్మాణానికి తమ కుటుంబం తరపున లక్షరూపాయలు విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. 1987లో భవన నిర్మాణానికి దాతల సహకారంతో స్థలం సేకరించినా, కొన్ని అవాంతరాలు ఎదురవడంతో నిర్మాణం ఆలస్యమైందన్నారు. త్వరలోనే నూతన భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు యరగుడిపాటి రామారావు, ఉపాధ్యక్షులు ఇసకపల్లి శివప్రసాద్, కార్యదర్శి చిట్టమూరు శ్రీనివాసరావు, కోశాధికారి రత్నాకరరావు, సహాయకార్యదర్శి పి.వెంకటరమణ, పవన్, ఆర్.సుబ్బారావు, పిడూరు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రావూరి సత్యనారాయణ, యన్.వి.సూర్యనారాయణ, పురుషోత్తం, నరసింహారావు, శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేకదృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రమణకుమార్

గూడూరులో గిరిజన తల్లీ కూతుళ్ల అనుమానాస్పద మృతి కేసును కొత్తకోణంలో దర్యాప్తు చేపట్టనున్నట్లు ఎస్పీ రమణ కుమార్ అన్నారు. గూడూరులోని డిఎస్పీ కార్యాలయంలో ఇటీవల సబ్‌డివిజన్‌లోని సిఐ, ఎస్సైలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఇటీవల వెలుగుచూసిన తల్లీకూతుళ్ల కేసు విషయమై కొత్తగా బాధ్యతలు చేపట్టిన గూడూరు డిఎస్పీ చౌడేశ్వరీ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గూడూరు సబ్‌డివిజన్ పరిధిలో నేరాల అదుపుకు ప్రత్యేకదృష్టి సారిస్తున్నామన్నారు. డివిజన్‌లో ఎస్సీ ఎస్టీ కేసులు సుమారు 80వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన విచారణ చేయాల్సిందిగా సూచించామన్నారు. జిల్లాలో సుమారు 35ఎస్సైపోస్టులు ఖాళీగా వున్నాయన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైలు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఖాళీలను భర్తీ చేయలేదన్నారు. డివిజన్ పరిధిలో ఎర్రచందనం, సిలికా, ఇసుక అక్రమరవాణాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఇటీవల టోల్‌ప్లాజాల వద్ద ఏర్పాటు చేసిన సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని క్రైం రిపోర్టును అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో గూడూరు డిఎస్పీ కె.చౌడేశ్వరీ, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కోలుకోదు



మాట్లాడుతున్న శ్యాంప్రసాద్


రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిందంటే అది దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వల్లేనని వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గూడూరు డీఎన్నార్ కమ్యూనిటీహాలులో సోమవారం ఆయన నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో వైఎస్సార్ పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు. ఫలితంగా 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పాదయాత్రలో గుర్తించిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఉచిత విద్యుత్, రూ॥2కే కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంటు, వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇల్లులేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా నీడ కల్పించిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైఎస్సార్ ఆశయసాధనకు కృషిచేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని జైలుపాలు చేసి బెయిల్ రాకుండా కుట్రలు పన్నుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, టీడీపీలకు ఓటుతో బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున గూడూరు నియోజకవర్గంలో ఎవరు పోటీచేసినా గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అన్వర్‌బాషా, భాస్కర్‌గౌడ్, బీసీ సంఘం నాయకురాలు శ్రీదేవి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, తలమంచి శ్రీనివాసులరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరమణారెడ్డి, గోపాల్ నాయుడు, ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఇంటర్‌లో భవ్య ప్రతిభ



సెకండ్‌ఇయర్ ఇంటర్‌లో గూడూరు కరుణామయి కాలేజీలో చదివిన కడివేటి భవ్య(18సం॥లు) 982 మార్కులు సాధించి గూడూరు డివిజన్‌లో ఫస్ట్ ర్యాంకు తెచ్చుకొన్నారు. వారి తండ్రి కడివేటి రామమూర్తి, నెల్‌క్యాస్ట్ లిమిటెడ్‌లో క్వాలిటీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. ఆమెకు "లాయర్" శుభాకాంక్షలు.

## గంజాయి స్వాధీనం



మనుబోలు మండలం మడమనూరు బీసీకాలనీలో నివాసం ఉంటున్న రమణయ్య నుంచి 105కిలోల గంజాయిని పోలీసులు దాడిచేసి స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు డీఎస్పీ కె.చౌడేశ్వరి తెలిపారు. ఇటీవల ఆమె తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. విశాఖ జిల్లా చింతపల్లి చుట్టుప్రక్కల గ్రామాల్లో రమణయ్య అక్కడి అడవులలో గిరిజనుల వద్ద గంజాయిని సంపాదించి మడమనూరు వద్ద విక్రయాలు చేస్తుండేవాడని తెలిపారు. ఈ సమాచారం తెలుసుకొన్న పోలీసులు మడమనూరులో దాడులు చేయగా, అక్కడే ఎనిమిది బస్తాలలో ఉన్న 105కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, దీనికి సంబంధించిన 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ గంజాయి విలువ సుమారు 2.11లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో సి.ఐ. వేమారెడ్డి, ఎస్ఐలు మారుతీకృష్ణ, దశరథ రామారావు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

PDF Compressor Free Version



# 15న ఆనం రావడం ఖాయం



అరు నెలలుగా నెల్లూరు గాలికి, నెల్లూరు నీళ్లకు, నెల్లూరు బిర్యాని, చేపలపులుసుకు దూరమైన ఆనం వివేకానందరెడ్డి 15వ తేదీ నెల్లూరులో దిగుతున్నారు. జనవరి నెల నుండి ప్రతి నెలా ఆయన రాక వాయిదాపడుతూ వచ్చింది. ఈ నెలలో కూడా 5వతేదీ రావాలనుకుని మళ్లీ వాయిదా వేసుకున్నారు. వాస్తవానికి 12వతేదీ రావాల్సి వున్నా, హైదరాబాద్‌లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కొడుకు పెళ్లికి హాజరుకావాలనే ఉద్దేశ్యంతో వాయిదా వేసుకున్నారు. 14వతేదీ సాయంత్రం హైదరాబాద్ నుండి ఛార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరుతారు. 15వతేదీ తెల్లవారు జామున నెల్లూరు రైల్వేస్టేషన్‌లో దిగుతారు. ఆయన అనారోగ్య రీత్యా స్టేషన్ నుండి ఇంటికి వెళ్లడానికి వాడే జీపును ప్లాట్‌ఫాం మీదకు తీసుకువచ్చే విధంగా రైల్వేశాఖ నుండి అనుమతి తీసుకున్నారు. ఆయన దిగే భోగీ వద్దకే కారు రానుంది. ఆరు నెలల తర్వాత వివేకా వస్తుండడంతో ఆయనను చూడాలని చాలామంది ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు.

# 21న రేషన్ డీలర్లకు రాతపరీక్ష

కొత్తగా ఎంపికకానున్న చౌకదుకాణం డీలర్లుకు ఈనెల 21న రాతపరీక్షను నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఆర్డీఓ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 14వతేదీ దరఖాస్తుల స్వీకరణకు ఆఖరి గడువని, దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలోనే రాత పరీక్షలు, మౌలిక పరీక్షలు ఉంటాయన్నారు. నెల్లూరు డివిజన్ పరిధిలోని 23 చౌకదుకాణాలకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ పద్ధతిలో ఎంపికలు జరుగుతాయన్నారు.

# వేదగిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండలో వెలసియున్న వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పాయసం నాగేశ్వరరావు తెలిపారు. 23న నృసింహ జయంతి రోజు బంగారు గరుడసేవ, 24న రాత్రి కల్యాణం, 25న రథోత్సవం నిర్వహిస్తారు.

# టిటిడి ధార్మిక ప్రచారమండలి

--- అర్హులను విస్మరించారు ---

తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక ప్రచార మండలి జిల్లా అధ్యక్షులుగా సి.వి.సుబ్రహ్మణ్యంను నియమించారు. అలాగే ఉపాధ్యక్షుడుగా కొండా శేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా సింహపురి స్పానింగ్ సెంటర్ అధినేత ధనుంజయ, సభ్యులుగా ఆలూరు శిరోమణిశర్మ, ప్రొ॥ అన్నలూరు బాలాజీ రవికుమార్‌లను నియమించారు. మూడేళ్ల పాటు ఈ కార్యవర్గం కొనసాగుతుంది. జిల్లాలో శ్రీనివాసుని కళ్యాణోత్సవాలు నిర్వహించడానికి, హిందూ ఆచారాల పరిరక్షణకు, ధర్మప్రచారానికి ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఈ కమిటీ కృషి చేస్తుంది. నెల్లూరీయులకు డాలర్ శేషాద్రిలా అనునిత్యం స్వామివారి సేవలో వుండే వాకాటి విజయకుమార్‌రెడ్డికి, ఆయనకు చేదోడు వాదోడుగా అండదండలందించే వీరిశెట్టి సుధాకర్‌కు ఈ కమిటీలో ప్రాధాన్యత లభించకపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ కమిటీలో అర్హులను విస్మరించినట్లు నెల్లూరు జిల్లాలోని స్వామివారి భక్తులు భావిస్తుండడం గమనార్హం.

# బెయిలు లేదు.. జైలే



వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల ఆరోపణల మీద జైలుకెళ్ళి ఏడాది కావస్తుంది. కాని బెయిలొచ్చే మార్గం మాత్రం కనిపించడం లేదు. బెయిల్ పిటీషన్ విచారణకొచ్చినప్పుడల్లా ఆయనకు బెయిల్ వస్తుందని అభిమానులు ఆశగా ఎదురుచూడడం, సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 9వ తేదీన సర్వోన్నత న్యాయస్థానంలో జగన్ బెయిల్ పిటీషన్ విచారణకు రాగా న్యాయమూర్తి ఆ పిటీషన్‌ను కొట్టివేసారు. అలాగే జగన్‌పై కేసుల విషయంలో తుదిఛార్జిషీట్‌లను సెప్టెంబర్‌నెలలోపు పూర్తి చేయాలని సిబిఐకి గడువు విధించారు. గతంలో సుప్రీంకోర్టు జూన్‌కల్లా జగన్ కేసును తేల్చాలని సిబిఐని ఆదేశించింది. కాని ఈసారి సెప్టెంబర్‌దాకా గడువిచ్చింది. అంటే ఇంకో ఐదు నెలలు జగన్ బెయిల్ కోసం ఎదురు చూడక తప్పదు. గురువారం జగన్‌కు బెయిల్ వస్తుందని అభిమానులు నమ్మకంతో ఎదురు చూసారు. కాని సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించేసరికి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిళ్లకు లొంగిపోయే సిబిఐ జగన్ కేసును సాగదీస్తూ బెయిల్ రాకుండా అడ్డుకుంటుందని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో ఆడిటర్ విజయసాయిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ జూన్ 5వతేదీలోగా కోర్టులో లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇదే కేసులో నిందితుడుగా వున్న నిమ్మగడ్డ ప్రసాద్‌కు కూడా బెయిల్ నిరాకరించారు.

# అమృతఫలం శ్రీమదాంధ్ర మహాభారతం

## ఆచార్య సంగనభట్ల నరసయ్య



సంగనభట్ల నరసయ్యను సత్కరిస్తున్న ముఖ్యఅతిథులు

నెల్లూరు పద్యకళాపరిషత్ ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్‌హాలులో ఈ నెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు ద్రోణ పర్వంపై కరీంనగర్ జిల్లా, ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాల విశ్రాంత ప్రాచార్యులు ఆచార్య సంగనభట్ల నరసయ్య ఉపన్యసించారు. 6వ తేదీ సోమవారం సాయంత్రం 6.30గంటలకు జరిగిన సభకు మురళీకృష్ణ 70 యండి వీరిశెట్టి హజరత్‌బాబు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా సభాపోషకులుగా అచ్యుత సుబ్రహ్మణ్యం కల్యాణ మండపం అధినేత అచ్యుత సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రోణపర్వం – ప్రథమాశ్వాసముపై సంగనభట్ల ఉపన్యసిస్తూ ప్రపంచ సాహిత్యంలో మహాభారతం అతిగొప్ప ఇతిహాస గ్రంథమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగనభట్ల నరసయ్యను సంస్థ సభ్యులు శాలువా, పూలమాలతో సత్కరించారు.

7వ తేదీ మంగళవారం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా, సభాపోషకులుగా నెల్లూరుజిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు వొమ్మిన సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ద్రోణపర్వం– ద్వితీయాశ్వాసముపై సంగనభట్ల ఉపన్యసిస్తూ తిక్కన హరిహరనాథతత్త్వానికి మహాభారతమే మూలమన్నారు.

8వ తేదీ బుధవారం జరిగిన సభకు 'లాయర్' వారపత్రిక అధినేత తుంగా శివప్రభాత్‌రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించి మాట్లాడుతూ పద్యకళాపరిషత్ ఆధ్వర్యంలో ఉపన్యాసాలతో పాటు ఏడాదికోసారి పద్య నాటక పోటీలను ఏర్పాటు చేయాలని, పోటీలకయ్యే ఒక్కరోజు ఖర్చును తన తండ్రి స్వర్గీయ తుంగా రాజగోపాలరెడ్డి జ్ఞాపకార్థం విరాళంగా అందజేస్తానని కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా, సభాపోషకులుగా కుట్టి విద్యా సంస్థల డైరెక్టర్ లతీఫ్ కుట్టి పాల్గొన్నారు. సంస్థ సభ్యులు లతీఫ్‌కుట్టిని సన్మానించారు. ద్రోణపర్వం–తృతీయాశ్వాసముపై సంగనభట్ల ఉపన్యసిస్తూ కృష్ణార్జునులు శివకేశవ స్వరూపంగా వివరించారు.

9వ తేదీ గురువారం జరిగిన సభకు నెల్లూరుజిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ సి.హెచ్.పెంచలరెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. అమ్మా ఫర్నిచర్‌మాల్ అధినేత గడ్డం సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా, సభాపోషకులుగా వ్యవహరించారు. ద్రోణ పర్వం – చతుర్థాశ్వాసముపై సంగనభట్ల ఉపన్యసిస్తూ అమృతఫలం శ్రీమదాంధ్ర మహాభారతమని వివరించారు. ఈ కార్యక్రమాలను నెల్లూరు పద్యకళాపరిషత్ అధ్యక్షులు మెట్టు రామచంద్రప్రసాద్, కార్యదర్శి యం.వేణుగోపాలయ్య, కోశాధికారి సహస్ర సభాసింహం టి.వి.నరసింహం, సంయుక్త కార్యదర్శి సి.హెచ్. వెంకటేశ్వరరావు, కార్యవర్గసభ్యులు నలుబోలు బలరామయ్యనాయుడు, కె.సుందర రామయ్య, సి.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. నెల్లూరు నగర ప్రముఖులు, కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# 'తానా'కు శ్రీమతి బాలార్క



తన గానామృతంతో సంగీతప్రియులను అలరిస్తున్న ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి జె.బాలార్క మే 24, 25, 26తేదీలలో అమెరికా దేశం టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ నగరంలో జరగనున్న తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) 19వ ద్వైవార్షిక సభలలో పాల్గొననున్నారు. ఈ సభలలో తొలిరోజు పద్మవిభూషణ్, గానగంధర్వ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యంచే 'పాడుతాతీయగా' సంగీత కార్యక్రమం జరుగనుండగా, చివరిరోజు ప్రఖ్యాత గాయకుడు జేసుదాసుచే సంగీత కచేరి జరుగుతుంది. వీరితో పాటు ఈ సభలలో ఒకరోజు నెల్లూరుకు చెందిన బాలార్కచే సంగీత కచేరి వుంటుంది. ఇది కేవలం ఆమెకు వచ్చిన అవకాశమే కాదు, అమెరికాలోని తెలుగువారికి ఆమె మధురగానాన్ని వినేందుకు వచ్చిన అపురూప అదృష్టమనుకోవాలి.

శ్రీమతి జె.బాలార్క 27ఏళ్లుగా సంగీత సాధన చేస్తున్నారు. ఆమె భర్త జె.వి.ఎస్.భాస్కర్ ఆమెను అన్ని విధాలా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. తన సంగీత ప్రయాణంలో ఆమె ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆకాశవాణి కార్యక్రమాలలోనూ, తిరుమల తిరుపతి దేవస్థానంలోనూ, ఎన్నో సంగీత, భక్తి కచేరిలు నిర్వహించి శ్రోతల ప్రశంసలందుకున్నారు.

విద్యార్థి దశలోనే రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ సంగీత పోటీలలో ఆమె తన ప్రతిభతో అనేక పురస్కారాలు, అవార్డులు, బహుమతులు సాధించారు. నవదుర్గ స్తోత్రమాలిక, సాయి నామామృతం, శ్రీ గణేష స్తవమంజరి, కస్తూరి తిలకం వంటి భక్తి సీడీలను రూపొందించి భక్తులకు అందజేశారు. ఈమె శిష్యులు ఈటీవి, మాటీవి, జీటీవీలలో నిర్వహించిన అనేక పాటల పోటీలలో తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించి తమ గురువర్యురాలు బాలార్కకు కీర్తి తెచ్చారు. బాలార్క సంగీత ప్రావీణ్యం గురించి తెలుసుకున్న ప్రవాసాంధ్రులు ఆమెను అమెరికాకు ఆహ్వానించారు. 'తానా' సభలలో ఆమె గానామృతాన్ని ఆస్వాదించనున్నారు. మే12న బయలుదేరి 'తానా' సభలకు వెళుతున్న బాలార్కకు 'లాయర్' అభినందనలు.






Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.